


## వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

8వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 01, మార్చి 2025 16 పేజీలు






# అడవి దారిలో.. అన్నీ ప్రశ్నలే

ఎంకిపెళ్ళి సుబ్బి చావుకొచ్చిందనేది ఓ పాత సామెత. గిరిజన సంక్షేమం కోసం పూసుగుంట అడవుల్లో జరుగుతున్న రహదారి విస్తరణ కాంట్రాక్టు వ్యవహారం కూడా ఇలానే ఉంది. కాంగ్రెసేతర పైరవీకారులొకరికి దీన్ని కట్టబెట్టారనే వార్త బయటికి రావడంతో నియోజకవర్గ అధికార కాంగ్రెస్ పార్టీ చూరుకి నిప్పంటుకుంది. ఈ జ్వాల పైకొప్పుకి ఎగబాకి మొత్తాన్నీ బూడిద చేయడానికి బహుశా సమయం ఉండకపోవచ్చు. గడచిన ఎన్నికల్లో మూడురంగుల జండాకి పూర్తివ్యతిరేకంగా పనిచేసిన సదరు సీనియర్ కి పెద్దపీటవేసి కూర్చోబెట్టినట్టు దాదాపు తేలిపోవడంతో..ఏ అధికార కేంద్రం ఈ పనిచేసిందనేది ఇప్పుడు క్యాడర్‌కి అంతుపట్టడంలేదు.

అశ్వారావుపేట/దమ్మపేట ఏజన్సీ, ప్రభాతవార్త

### ఇసుక దోపిడీకి సూత్రధారులెవరు

తలలు పీక్కున్నా చివరికి నియోజకవర్గ స్థాయి ప్రముఖుడే ఈ సాహసం చేసి నెత్తినెక్కించుకున్నారేమో అనే అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. సగటు కార్యకర్తకు ఈ పర్యవసానం ఎట్టిపరిస్థితుల్లోనూ రుచించదు. అందుకు కారణాలను రాజకీయాల్లో ప్రత్యేకంగా చెప్పాలా ఏం ? ఎన్నికల సమయంలో క్యాడరంతా కాంగ్రెస్ విజయం కోసం నానా అగచాట్లు పడుతుంటే.,ఆ "సీనియర్" మాత్రం ఇందుకు వ్యతిరేకంగా పనిచేసి అవస్థలపాలు చేశారు.

- వేల టన్నులు తవ్వుతుంటే
- అటవీశాఖ ఎక్కడుంది
- క్షేత్రస్థాయి సిబ్బంది నిద్రపోతున్నదా
- గిరిజన సంక్షేమం మాటున ఊళ్లోనూ అమ్ముతున్నారా
- అందర్నీ బుట్టలో పెట్టే ఆ లీడర్ పేరేంటి
- చీకటి ఒప్పందపు శిబిరం రోడ్డుకి ఎటువైపు
- కాంగ్రెస్‌లో నిప్పులు పోసిన పూసుగుంట కాంట్రాక్ట్

16వ పేజీలో...

# విద్యార్థుల భవిష్యత్ కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మారుతున్న పోటీ వ్యవస్థకు అనుగుణంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి
- ఉన్న వనరులను ఉపయోగించుకొని పిల్లల జీవితాలు బాగు చేయడంలోనే మన విజయం ఉంటుంది
- జిల్లాలో డిఎస్సి2024 ద్వారా నియామకమైన ఉపాధ్యాయుల బోధన శిక్షణ లో దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త : ఆధునిక విద్యలో మార్పులను అవగతం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా ఉపాధ్యాయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ కాలనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి 2024 ద్వారా ఇటీవల నియామకమైన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. బోధన అంశాలు తెలుగు, గణితం, ఇంగ్లీషు, ఈవీఎస్ బోధన, పాఠశాల, తరగతి గదులలో ఉన్న వనరులను సద్వినియోగం, స్వయంగా సౌకర్యాలు సృష్టించుకొని విద్యార్థులుకు అందించే ఆధునిక విద్య వ్యవస్థ పై నూతన ఉపాధ్యాయులకు

2వ పేజీలో...



# ఏసీబీ వలలో కూలీ లైన్ హెచ్ఎం

- రూ.20 వేలు తీసుకుంటూ పట్టుబడిన ప్రధానోపాధ్యాయుడు

3వ పేజీలో...



# దారుణం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ కుమారుడు తల్లిదండ్రుల కోరిక మేరకు కష్టపడి చదివి మెడికల్ కళాశాలలో సీటు సంపాదించాడు..! తమ కుమారుడు వైద్యుడు అయ్యి రోగుల పాలిట దైవంగా నిలుస్తాడని కలలు కన్నారు ..! కానీ దైవంలో కలిసి పోతాడని కలలో కూడా ఊహించి

- -మెడికల్ సీటు వచ్చిందనే ఆనందం తీరేలోపే
- -దైవ దర్శనానికి వచ్చి అనంతలోకాలకు ..
- -మిన్నంటిన తల్లిదండ్రుల రోధనలు
- -గోదావరిలో మునిగి ఇద్దరు యువకులు మృత్యువాత



2వ పేజీలో...

# ట్రాక్టర్ ప్రమాదంలో.. ఇద్దరు మృతి

చర్ల : పిబ్రవరి 28, ( ప్రభాతవార్త ) చర్ల మండల కేంద్రంలోని గుంపెనగూడెం గ్రామంలో శుక్రవారం తెల్లవారిఝామున జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఓ అదివాసీ గిరిజనుడు మృతిచెందగా మరోకరికి తీవ్రగాయాలైయ్యాయి. ఈ ఘటనకు



2వ పేజీలో...

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చిత్తశుద్ధితో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను ఈ మూడు నెలల్లో బోధన అనుభవాలు, పాఠశాల పరిస్థితులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్య పై కొత్త టీచర్లు తమ, తమ అభిప్రాయాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలోని మార్పులకు సమానంగా ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మా, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు. మంచి చదువుతోనే అందరికీ సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి వెలుగు నిచ్చేవారని, అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తున్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుం దని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌళిక వసతులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహనాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుంబాలు బాగుప డతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయవంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవే త్తల ఎదుగుదలకు కారణం ప్రభు త్వ ఉపాధ్యా యుడేనని, ఇది మీరంతా గుర్తుం చుకోవాలని అన్నారు. మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థం ముందుగా పరీక్షించి దానినీ పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఉన్న వనరులను ఉపయోగించుకొని ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు. రాబోయే సమాజానికి గట్టి పునాది వేసే బృహత్తర బాధ్యత మీపై ఉందని ఇది ఎప్పటికీ మరువవద్దని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, మండల విద్యా శాఖ అధికారులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో ఇద్దరు గిరిజనులు మృతి

(మొదటి పేజీ తరువాయి..)

సంభందించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..గుంపెన గూడెం గ్రామంలో ఓ వ్యక్తి నూతనంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. ఈ క్రమంలో పునాదిలో ఇసుక తోలేందుకు ఓ ట్రా క్టర్ యజమానికి ఇసుక నింపేందుకు ఒప్పందం కుదుర్చున్నట్లు తెలిసింది. అయితే వ్యవసాయ సీజన్ కావడంతో పనుల కోసం ఈ ప్రాంతానికి వలస వచ్చిన ఐదుగురు ఆదివాసీలు అట్టి ఇంటికి ఆవరణలో రాత్రి సమయంలో నిద్రించినట్లు సమాచారం. వీరందరూ చత్తీస్‌గఢ్ కు చెందిన వలస కూలీలు. అర్ధరాత్రి సమయంలో ఇసుక లోడ్‌తో వచ్చిన ట్రాక్టర్ వారిని చూసుకో కుండా ట్రాక్టర్ నడపడంతో ప్రమాదవశాత్తు ఇద్దరు వ్యక్తులపై ట్రాక్టర్ వెళ్లింది. నిద్రిస్తున్న వారిలో కుంజం షన్ను అక్కడికక్కడే మృతిచెందగా మరో ఆదివాసీ యువకుడు శ్యామల చెన్నుకి తీవ్రగాయా లైయ్యాయి. గాయపడిన వ్యక్తిని హుటాహుటిన అంబులెన్స్ సాయంతో భద్రాచలం వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు కాగా అతను సైతం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిసింది. ఘటన విషయాన్ని తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనకు సంభందించిన వివరాలను సేకరించి నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపిన డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహిళల జీవితాలలో మార్పు దిశగా అడుగులు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మహిళా సమాఖ్యలు పరిశీలించాలి**

**గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :**

మహిళల జీవితాలలో మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడ్డాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక టేకులపల్లిలో నిర్వహించిన గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సరిగ్గా చూస్తున్నారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరుపై, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మహిళలతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ కోసం నిర్దేశించిన సమయంలో వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో హాజరవుతున్నారో లేదో గమనించి



సమాచారం అందించాలని కలెక్టర్ మహిళా సమాఖ్య సభ్యులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నైపుణ్యం గల వైద్యులు, మందులు , ఆధునిక పరికరాలు ఉచితంగా వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు మరింతగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా వైద్యులు వైద్యం చేయకుండా ప్రైవేట్ క్లినిక్ కు రిఫర్ చేయడం వంటివి చేస్తే సదరు వైద్యుల వివరాలు తన దృష్టికి తీసుకొని రావాలని, మీ పేరు బయటకు రాకుండా సంబంధిత వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ కొంతమంది మగపిల్లలు మాత్రమే కావాలని కోరుకుంటున్నారని, అటువంటి వారికి ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు అయినా, వేరే ఎవరైనా సహకరిస్తున్నట్లు, ఆడపిల్ల కాబట్టి అబార్షన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఆ సమాచారాన్ని అందజేయాలని, చట్టరీత్యా వారిపై ఏ చర్యలు తీసుకోవాలో ఖచ్చితంగా తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేరు బయటికి రాదని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ విష్ణువందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమీన్ లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద చేపట్టే పనులను వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్ లు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన, సీజన్ మారే సమయంలో మన శరీరం ఆ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల వెంటనే వచ్చే వ్యాధులు గురించి, ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం, కాళ్ల నొప్పులు, తుమ్ములు, వాంతులు, విరోచనాలు వంటివి సీజన్ మారే సమయంలో అధికంగా వస్తాయని, సీజన్ మారే సమయంలో జాగ్రత్తలు తెలుపుతూ, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే స్వీకరించాలని, గోరువెచ్చని నీటిని త్రాగాలని, ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని, అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, బేటి బచావో, బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దారుణం

(మొదటి పేజీ తరువాయి..)

ఉందరు ..! తమ కుమారుడు సాధించిన విజయం పట్ల బంధువులకు, స్నేహితులకు ఆ తల్లిదండ్రులు గొప్పగా చెప్పుకున్నారు ...! అందరూ ప్రశంసలతో ముంచెత్తారు ..! భద్రాద్రి రామయ్య పాదాల చెంతనే సీటు రావడంతో మొక్కులు తీర్చుకునేందుకు భద్రాచలానికి వచ్చారు...! వీరి ఆనందాన్ని విధి ఓర్వలేకపోయిందో ఏమో...! ఆ ఆనందం తీరకముందే కాలం జల రూపంలో కాటేసింది ..! చేతికి అంది వచ్చిన తమ కుమారుడు శవమై వారి కళ్ళ ముందు కనిపించగానే ఆ తల్లిదండ్రులు నిర్ఘంతపోయారు..! అప్పటి వరకు మొఖం మీద చిరునవ్వుతో ఆడుతూ .. పాడుతూ ... తమ కళ్ళ ముందే ఉన్న తమ కుమారుడు మృతదేహంగా మారి నలుగురు మోసుకు వస్తుంటే ఏమీ జరుగుతుందో అర్థం కాలేని ఆ తల్లిదండ్రులు డైనమాలో పడిపోయారు ..! తమ కుమారుడి మృత దేహాన్ని ఒడ్డుకు తీసుకురాగానే ఆ తల్లిదండ్రులు గుండెలు పడిలేగా రోధించారు ..! ఆ రోధనలు చూపరులను సైతం కన్నీళ్లు పెట్టించాయి ..! వివరాలలోకి వెళితే ...

వికారాబాద్‌కు చెందిన హరిప్రసాద్ (18) భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని మెడికల్ కళాశాలలో సీటు సంపాదించాడు. దీంతో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి మొక్కులు సమర్పించుకుందామని తన తల్లిదండ్రులు, తన సోదరి భర్త అయిన పవన్‌కుమార్ (22), అత్తయ్యలతో కలిసి శుక్రవారం భద్రాచలంకు విచ్చేశారు. ముందుగా గోదావరి స్నానం ఆచరిద్దామని గోదావరి వద్దకు వెళ్ళాడు. తన బావ పవన్‌కుమార్‌తో కలిసి జనాలు ఎవ్వరూ లేని చోట స్నానం చేద్దామని గోదావరిలోకి దిగారు. లోతును అంచనా వేయకుండా ముందుకు వెళ్ళడంతో గల్లంతయ్యారు. గమనించిన హరిప్రసాద్ తండ్రి కాపాడేందుకు వెళ్ళి అతను కూడా మునిగిపో సాగాడు. ఒడ్డున ఉన్న హరిప్రసాద్ తల్లి బిగ్గరగా అరవడంతో అక్కడే ఉన్న జాలర్లు వెంటనే స్పందించి తండ్రిని కాపాడారు. కానీ గల్లంతైన హరిప్రసాద్, పవన్‌కుమార్‌ల ఆచూకీ లభ్యం కాలేదు. దాదాపు గంట సేపు ప్రయత్నించగా మృతదేహాలు లభ్యం అయ్యాయి. దీంతో విషయం తెలుసుకున్న పట్టణ సీఐ బరపాటి రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# 30 రోజుల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి

**ఇంటర్ పరీక్షలు, ఎల్.ఆర్.ఎస్. పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్**

**ఖమ్మం , ఫిబ్రవరి 28, ప్రభాత వార్త:**

30 రోజుల్లో పెండింగ్ లో ఉన్న 70 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్.ఆర్.ఎస్. పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటర్ పరీక్ష కేంద్రాలలో ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, పరీక్షలు సజావుగా నిర్వహించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ.. రెవెన్యూ , ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి బృందంగా పని చేస్తేనే ఎల్ఆర్ఎస్ లో పురోగతి సాధ్యమని అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 70 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని, ప్రతి రోజు ఎంత మేరకు దరఖాస్తులు పరిష్కరించవచ్చు పరిశీలించి, ప్రతి బృందానికి లక్ష్యాలు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని కలెక్టర్ గా తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని, 30 రోజుల వ్యవధిలో 70 వేల దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. 9 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను జిల్లాలో ఆమోదించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ లేని పక్షంలో అక్రమ నిర్మాణాల తొలగింపు ఉంటుందని, నిర్మాణాలకు అనుమతి ఉండదని వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూచించారు. మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు అందించాలని, పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిఎం హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్టిసి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ చంద్రమౌళిని నేటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోండి

**- ప్రజలకు మంచి చేస్తే చిరస్థాయిగా గుర్తుంచుకుంటారు..**

**- పదవీ విరమణ సభలో వక్తలు**

*తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

ప్రజలతో మమేకమై పనిచేస్తే ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని ఖమ్మం, కొత్తగూడెం జిల్లా పరిషత్ సీఈఓలు దీక్షితా రైనా, కె. నాగలక్ష్మిలు కొనియాడారు. శుక్రవారం తల్లాడ ఎంపిడిఓ మిట్టకోల చంద్రమౌళి పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ పంచాయితీ రాజ్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసి, ప్రజల మన్ననలు పొందడమంటే ఆషామాషీ కాదని చంద్రమౌళి విధి నిర్వహణలో కఠినంగా ఉండేవారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు చంద్రమౌళి దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. సన్మాన గ్రహీత ఎం. చంద్రమౌళి మాట్లాడుతూ పంచాయితీ రాజ్ శాఖలో సుదీర్ఘ కాలం పనిచేసి, మన్యం జిల్లాలో నక్సలైట్ల నుంచి ప్రాణ హానీ ఏర్పడిందని గుర్తుచేశారు. ఆనాడు కోయ జాతి





మహిళలకు ప్రభుత్వం గర్భిణీలకు రూ. 500లు కేటాయించగా తాను ఎంపిడిఓగా ఎక్కువ మందిని గుర్తించి పంపిణీ చేయడం జరిగిందని, ఒక రోజు ఎన్నికల సమయంలో అన్నలు పోలింగ్ బాక్స్‌లను తీసుకెళ్ళనీయకుండా అడ్డుపడిన విషయాన్ని పోలీస్‌లకు సమాచారం అందించగా అది వారు నేరంగా భావించి తనను టార్గెట్ చేసి పోలింగ్ జరిగిన గ్రామాన్ని అన్నలు చుట్టుముట్టి జల్లెడ పట్టగా తాను సహాయపడ్డ ఓ గర్భిణి మహిళ ఈ విషయాన్ని పసిగట్టి బాలింత గదిలో తనకు పునరావాసం కల్పించడంతో బతికి బయట పడ్డానని ఆ రోజు తాను చేసిన పుణ్యం తనను రక్షించిందని గుర్తు చేశారు. తాను విధి నిర్వహణలో నిఖచ్చిగా ఉన్నానని, కొన్ని సందర్భాల్లో ఇబ్బంది పెట్టి ఉంటే మన్నించమని కోరారు. తల్లాడ ఎంపిడిఓగా ప్రజల్లో గుర్తుండే స్థాయిలో రింగ్ రోడ్‌ను తన శక్తి మేరా అభివృద్ధి చేశానని స్థానిక పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు రింగ్ రోడ్‌ను ముందుకు తీసుకెళ్ళానని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, ఎంపిడిఓల సంఘం అధ్యక్షుడు ఎస్‌కె. సిలార్ సాహెబ్, రిటైర్డ్ సీఈఓ ఎంపి. చతుర్వేది, ఎంపిడిఓలు చంద్రశేఖర్, ఏపిడి వెంకట పతిరాజు, ఎంపిఓలు కొండపల్లి శ్రీదేవి, వై. సురేష్, సూపరెండెంట్ వాణిశ్రీ, తల్లాడ ఈఓ ఎన్‌యుఎంవి. కృష్ణారావు, ఏపిఓ కోటేశ్వరరావు, ఏపిఎం, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీను, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గ్రామీణ ప్రాంతాల్లో డిసిసిబి బ్యాంక్ సేవలు దోహదపడాలి



*తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

రైతులకు, విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల్లో డిసిసిబి బ్యాంక్ సేవలు దోహదపడాలని కాంగ్రెస్ నాయకులు డిస్ట్రిబ్యూటర్ కమిటి మాజీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం అన్నారుగూడెంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ద్వారా మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటిఎం కార్డు, ఫోన్ పే, బ్యాంక్ అకౌంట్లపై నా బార్డు ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని, భవిష్యత్తులో కూడా సేవలను మరింత విస్తరింపజేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా నాబార్డు డైరెక్టర్ బాల మురళీ మాట్లాడుతూ భవిష్యత్తులో అన్నారుగూడెం గ్రామంలోనే ఎక్కువ సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు దారా విష్ణుమోహన్‌రావు, దారి శ్రీనివాసరావు, తుమ్మలపల్లి సత్యనారాయణ, ఆపద రామారావు, గోగుల రాఘవ, గోవిందు శ్రీను పాల్గొన్నారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో సైన్స్‌డే వేడుకలు

*వైరా,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



వైరా మండల కేంద్రంలోని వాణి వివేకానంద విద్యాలయంలో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా చిన్నారి విద్యార్థులు సొంతగా తయారు చేసిన శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సైన్స్ ప్రదర్శనలను పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ చుండూరి కోటేశ్వరరావు వాణి పరిశీలించి వాటియొక్క విశిష్టతను తెలుసుకున్నారు. పిల్లలు తయారు చేసిన అనేక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరికి సైన్స్ యొక్క ఆవశ్యకత వైజ్ఞానికశాస్త్రాల్లో విద్యార్థులు ముందుండాలని తెలిపారు. సైన్స్‌డే రోజు ఇలాంటి అద్భుత కార్యక్రమాలు ఏర్పాటు చేసిన సైన్స్ టీచర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్‌డే

*వైరా,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



వైరా పట్టణంలో టైలర్స్‌డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్లు అందరూ కలిసి టైలర్స్‌డే జెండా ఎగరవేసి టైలర్స్‌డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ ఓవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ ప్రభుత్వం టైలర్లను గుర్తించి వారి ఉపాధికి రుణాలు అందించి చేయూతనందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు షేక్ నాగుల్‌షరీఫ్, ఉపాధ్యక్షులు సునీత, కోశాధికారి ప్రసాద్, కార్యదర్శి ఉద్దండు, సహ కార్యదర్శి మౌలాలి, గౌరవ సలహాదారు శ్రీనివాస్, యాకూబ్‌అలి, లక్ష్మణాచారి, నర్సింహారావు, సహాయకులు సాంబశివరావు, శివారెడ్డి, బాదుల్లా, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన జయమ్మ



*కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

నెమలిపురి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేక జయమ్మ బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి సమగ్ర విద్యాభివృద్ధికి, సామాజిక అభ్యున్నతికి పాటుపడి ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చి ఆదర్శంగా నిలిచారని మండల విద్యాశాఖాధికారి గుగులోత్ వెంకట్, పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, గోవింద్రాల కాంప్లెక్స్ హెచ్ఎం డి.నాగేశ్వరరావు, కాంప్లెక్స్ సెక్రటరీ జి.లింగనాయక్, నునావత్ వెంకన్న అన్నారు.గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన హెచ్ఎం మేక జయమ్మ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జయమ్మకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. జయమ్మ అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు పనిచేసి సమాజంలో తగిన గుర్తింపును పొందాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదన్నారు. చేసే సేవను బట్టే సమాజంలో గురువులకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లీలా వినోద, నెమలిపురితండా పూర్వపు హెచ్ఎం పోట్ల నాగేశ్వరరావు, పీఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శి టి.వెంకన్న, టీఎస్ టీటీఎఫ్ మండల అధ్యక్షులు జె.దేవ్‌సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుగులోతు బుజ్జి, పంచాయితీ కార్యదర్శి రామ్‌లాల్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రాము, గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,ఎంఐసి కో ఆర్డినేటర్ బాలాజీ,సిఆర్‌పి రమేష్ తదితరులు పాల్గొని జయమ్మను సన్మానించి ఆమె సేవలను కొనియాడారు.

## నీలాద్రి హుండీ ఆదాయం లెక్కింపు

*పెనుబల్లి, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పురాతన శైవ క్షేత్రం అయిన నీలాద్రి నందు శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం జరిగిన తిరునాళ్ళకు భక్తుల నుండి వచ్చిన హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఆలయ ఈఓ పాకాల వెంకట రమణ తెలిపారు. తిరునాళ్ళ సందర్భంగా నీలాద్రికి రూ. 10,47,000ల ఆదాయం నగదు రూపంలో వచ్చినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం శివరాత్రి ఆదాయంతో పోలిస్తే ఈ సంవత్సరం రూ. 50,000లు అదనంగా వచ్చినట్లు ఆయన తెలిపారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

*వైరా,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



వైరా మండల పరిధిలో రెబ్బవరం గ్రామానికి చెందిన కాంపల్లి రేణుక ప్రసవ నొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బోనకల్ 108 సిబ్బంది కోట భాను సహాన్ మిడిదిడ్డి మిథున్ చక్రవర్తి రెబ్బవరం చేరుకొని ప్రసవ వేదనతో ఉన్న గర్భిణీ స్త్రీని అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో వైరా వదనదకు రాగా నొప్పులు విపరీతంగా రావడం వలన అంబులెన్స్‌లోనే ప్రసవించడం జరిగింది. బాధితురాలికి 108 సిబ్బంది కాన్పు చేసి వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవల కోసం ఆసుపత్రిలో చేర్పడం జరిగింది. ఈ కాన్పులో రేణుకకు ఆడ శిశువు జన్మించడం జరిగిది. తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.

## యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

*పెనుబల్లి, ప్రభాతవార్త*

యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి యం. శ్రీనివాస్ తీర్పును వెలువరించినట్లు సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే.. 2020 సంవత్సరంలో వియం. బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన యువతి హత్య కేసును అప్పటి అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేసి ఛార్జ్ షీట్‌ను సమర్పించగా వాదోపవాదనలు విన్న న్యాయాధికారి యం. శ్రీనివాస్ గురువారం నిందితుడు బొల్లేడు నితిన్ (20) సత్తుపల్లికు జీవిత ఖైదుతో పాటు రూ. 10 వేల జరిమానా విధించినట్లు సిఐ వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా పనిచేసిన అప్పటి సిఐలు సురేష్‌కుమార్, రవికుమార్, కరుణాకర్, ప్రస్తుత సిఐ ముత్తు లింగయ్య, వియం. బంజర ఎస్సై వెంకటేష్‌ను ఏపిపి అబ్దుల్‌పాషా, కోర్టు కానిస్టేబుల్ గిరిని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఏసీబీ వలలో కూలీలైన్ హెచ్‌ఎం

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*

పాఠశాలలో విద్యార్థినులకు సెల్ఫ్‌డిఫెన్స్ నేర్పించేందుకు ఎంపిక చేసిన లేడీ ఇన్‌స్ట్రక్టర్‌కు ప్రభుత్వం మంజూరు రూ.30 వేలు ఇవ్వాలంటే, తాను సంతకం చేయాలంటే ఖచ్చితంగా తనకు రూ.20 వేలు లంచం ఇవ్వాలని, అప్పుడే తాను సంతకం చేసి ఆ డబ్బులు నీకు మంజూరు చేయిస్తానని వేదింపులకు గురి చేసిన కూలీలైన్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తాటి రవీందర్ ఏసీబీ అధికారుల వలలో చిక్కాడు. ప్రభుత్వం నియమ నిబంధనల మేరకు 50 మంది విద్యార్థులకు పైన ఉంటే వారికి ఆత్మరక్షణ గురించి శిక్షణ ఇవ్వడానికి వచ్చే ఇన్‌స్ట్రక్టర్లకు రూ.30 వేలు, అంతకంటే తక్కువ మంది విద్యార్థులు ఉంటే వారికి రూ.15 వేలు చొప్పున ఇస్తోంది. ఆ బిల్లులు మంజూరు కావాలంటే సదరు హెచ్‌ఎం బేరసారాలు చేయడంతో సదరు లేడీ ఇన్‌స్ట్రక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో దాడులు నిర్వహించి రూ.20 వేలు లంచం తీసుకుంటున్న హెచ్‌ఎంను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# స్థానిక సమరంలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్న ప్రజలు

**-బీఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్**

చర్ల, ప్రభాతవార్త :
చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల పల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు దాటుతున్న ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భద్రాచలంనియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారని అన్నారు. తెల్లం వెంకట్రావును బిఆర్ఎస్పార్టీ టికెట్ మీద ఎమ్మెల్యే గా బిఆర్ఎస్



పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి గెలిపిస్తే పార్టీని మోసం చేసి అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీలో చేరారని, చేరిన దగ్గర నుండి భద్రాచలం నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేసారో చెప్పాలన్నారు. చర్ల నుండి వెంకటాపురం వెళ్ళే రహదారి ఎంత అధ్వానంగా ఉందో అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్యే కనబడట్లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా తాలిపేరు సాగు నీరు అందక చేతికందిన వరి పంట ఎండిపోతుందని, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణం స్పందించి తాలిపేరు కింద పొలాలకు నీటిని విడుదల చేయాలని, అలాగే ఏకన్నగూడెం వద్ద బ్రిడ్జి కుంగి మూడు నెలలు కావస్తున్న అధికారులు కానీ ఎమ్మెల్యే కానీ ఇంతవరకు దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, తడికల బుల్లేబ్బాయి, బీసీ సెల్ మండల అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, టౌన్ కార్యదర్శి గాదంశెట్టి కిషోర్, టౌన్ యూత్ కార్యదర్శి కుక్కడప్పు సాయి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ లో బాల మేధావుల అద్భుత ఆవిష్కరణలు

సారపాక, ప్రభాతవార్త :
స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు నేషనల్ సైన్స్ డేను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్ .ఆర్ సైన్స్ ఎగ్జిబిషన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు .అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను వీక్షించి చిన్నారులను అభినందించారు. తదుపరి ప్రసంగం లో డాక్టర్:బి ఎన్ ఆర్ చదువుతోపాటు ఇలాంటి సైన్స్ ఆవిష్కరణలు వారి లో వున్న సృజనాత్మకతకు నిదర్శనం అని వారి ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. నేటి పోటీ



ప్రపంచంలో ముందుండాలంటే శాస్త్ర విజ్ఞానం పై ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి అన్నారు. భవిష్యత్తులో లో మేధావులుగా రాణించాలంటే అన్ని రంగాల్లో ముందుండేలా అనేక పోటీ పరీక్షల కు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిని సంసిద్ధులుగా చేస్తున్నామన్నారు .మొన్న నవోదయ, నిన్న సైనిక్, నేడు ఒలంపియాడ్ వంటి పోటీ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధించి దాదాపు 26 ప్రైజ్ లను సొంతం చేసుకున్నందుకు గాను చాలా గర్వంగా ఉందన్నారు. ఇంతటి విజయాలకు సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు నంది అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఎన్.ఆర్ ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాదు సైన్సు డే లో తయారుచేసిన ప్రాజెక్టుల లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికోన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ప్రధానోపాధ్యాయులు తోట మల్ల రమ ఆధ్వర్యంలో సైన్సు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. వందకు పైగా సైన్స్ ఎగ్జిబిట్స్ విద్యార్థులు తయారు చేసి చక్కగా వాటి గురించి వివరించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులు తయారుచేసిన ఆలోచనత్మకమైన ఎగ్జిబిట్స్ కి సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను ఐటిసి పిఎస్పీడీ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు తోట మల్ల రమ మాట్లాడుతూ .. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని వైజ్ఞానికపరమైన ఆలోచనలతో విజ్ఞానంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులైన దేవి కనకదుర్గ ,నాగ సువర్చల, బీవీ రత్నకుమారి ,పుష్పలత మమత ,రోజా రాణి , బాలేందర్, అమీనా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
పట్టణంలోని ఆర్టీవో ఆఫీసులో రోడ్డు భద్రత సదస్సును ఆర్టీవో సంగెం వెంకట పుల్లయ్య నిర్వహించారు. హెల్మెట్, సీట్ బెల్ట్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం, రోడ్డు భద్రతా ఉల్లంఘనలను నివారించడం, ప్రమాదాలను తగ్గించడం, ప్రాణరక్షణతో పాటు, సురక్షితమైన రోడ్డు ప్రయాణం కోసం దోహద పడతాయని పేర్కొన్నారు.ఇలాంటి సదస్సులు ప్రజలలో రోడ్డు భద్రతపై మంచి అవగాహన పెంచడం, ప్రమాదాలను నివారించడంలో సహాయపడతాయని వాహనదారులు ప్రజలు ఆకాంక్షించారు. ఈ సదస్సులో వాహనదారులు, లైసెన్స్ పొందిన డ్రైవర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# త్రివేణి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్ నందు ఉన్న త్రివేణి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్వెల్ పార్టీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోడూరి సత్యనారాయణ, కరస్పాండెంట్ ఉషారాణి మాట్లాడుతూ, త్రివేణి కళాశాల విద్యతో పాటు క్రమశిక్షణకూ సమ ప్రాధాన్యత ఇస్తూ అత్యుత్తమ వసతులు కల్పిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి మార్గదర్శకం చేస్తున్నామని, వారి విజయానికి నిత్యం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని తెలిపారు.ప్రిన్సిపాల్ తమ్మళ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఉత్తమ విజయాలు సాధించడంతో పాటు, విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడం మా ప్రధాన లక్ష్యంగా క్రమశిక్షణతో పాటు, సమాజంలోని మార్పులను అర్థం చేసుకుని, భవిష్యత్తుకు సిద్ధమయ్యేలా వారిని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా ఆదివారం భద్రాచలం పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. శాంతినగర్ కాలనీ, మెడికల్ కాలనీ, కూనవరం రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, కొత్తపేట కాలనీ, సుభాష్ నగర్ కాలనీ, ఎల్ ఎఫ్ స్కూల్ ఏరియాలలో ఉదయం 9 గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగునని, కావున వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.




# నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం ఖమ్మం పట్టణంలోని శ్రీనివాసనగర్‌కు చెందిన మసునూరి రామారావు, విజయకుమారి దంపతులు రూ.1,00,116లు విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# వెల్లువిరిసిన ఔదార్యం

**-నిరుపేద విద్యార్థికి పోలీసుల ఆపన్నహస్తం**

**-చర్ల పోలీసుల సహకారం అభినందనీయం**

చర్ల : ఫిబ్రవరి 28, ( ప్రభాతవార్త ) :



విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ ఏజన్సీ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తమకు తోచిన సేవలు చేస్తూ జిల్లాలోనే ప్రత్యేక స్థానం సంపాందించుకొని పలువురి మన్ననలు పొందుతూ శబాష్ అనిపించుకుంటున్నారు చర్ల పోలీసులు.. చర్ల మండలం లోని అంబేద్కర్ నగర్ కు చెందిన కెంబసర్తి నర్సింహారావు నాగమణి (తాపీ మేస్త్రీ) దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె కెంబసర్తి హర్షిత చర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, ఉత్తమ విద్యార్థినిగా (894) మార్కులతో ఉత్తీర్ణత సాధించింది తదుపరి బీఎస్సీ నర్సింగ్ చదవడం కోసం, ఆర్థిక సహాయం నిమిత్తం మీకోసం మేమున్నాం టీం ను సంప్రదించడంతో వారు చర్ల సిఐ కి విద్యార్థిని గురించి తెలిపారు.స్పందించిన సిఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్ లు విద్యార్థిని చదువు కోసం ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.అదే విధంగా మీ కోసం మీమున్నాం లైఫ్ టైమ్ డోనర్ జయ భారతి హస్పటల్ అధినేత గూడూరి సుదర్శన్ రూ.10 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. విద్యార్థిని పూర్తి కోర్సు అనగా మరో మూడు సంవత్సరాల వరకు మీకోసం మీమున్నాం సంస్థ నుండి అందిస్తామని చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ తెలిపారు.అదే విధంగా గత సంవత్సరం కూడా మూడు సంవత్సరాల జీఎన్ఎం కోర్సుకు ఎంపికైన గౌర్ల సింధు హాసిని (గొంపల్లి గ్రామ వాస్తవ్యురాలు) కు పూర్తి ఫీజును 35,000 ను సంస్థ స్పోన్సర్ చేసిందని తెలిపారు. సేవా కార్యక్రమాల కొరకు సంస్థ నుంచి పెట్టిన ఫండ్ రైజింగ్ పోస్టులకు పలుమార్లు స్పందించి వితరణలు పంపిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజువర్మ కు, చైర్మన్ డాక్టర్ లయన్ నీలి ప్రకాష్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఇప్పటి వరకు సంస్థ ద్వారా సుమారు 965 సేవా కార్యక్రమాలు చేపట్టి సుమారు రూ.85 లక్షల ఆర్థిక సహాయాన్ని



లబ్ధిదారులకు అందించడం జరిగిందనీ, పేద ప్రజల సంక్షేమం కోసం సంస్థ నిరంతరం కృషి చేస్తూందన్నారు. అదే విధంగా విద్య వైద్యం కనీస అవసరాలు అందక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకొనే దిశగా సంస్థను ముందుకు నడిపిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, బీవీ ప్రతాప్ కవ్వాల రాము, తాండవ రాయుడు, గూబ సురేష్, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవునికి ఆధునికత వైపు అడుగులు వేయించింది దర్జీలే

**- టైలర్స్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

ఆది మానవున్నీ తన నైపుణ్యంతో ఆదునికేతవైపు అడుగులువేయించింది దర్జీలేనని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం రామవరం సెంటర్లో ఏర్పాటు చేసిన ఉత్సవంలో పాల్గొని టైలర్లకు శుభాకాంక్షలు తలిపారు, కేకును కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నపేద వర్గాలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. వస్త్ర వ్యాపారంలో కార్పొరేట్ సంస్థలు అడుగుపెట్టడంతో



టైలర్లకు ఉపాధి కరువవుతుందని అన్నారు. రెడీ మేడ్ దుస్తుల ప్రవేశంతో టైలర్ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టైలర్లు ఆధునికతవైపు అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్ వృత్తిదారులకు వడ్డీలేని బ్యాంకు రుణాలు, ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, టైలర్లు నర్సింహరావు, పురుషోత్తం, బ్లూ మూన్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పారా లీగల్ వలంటీర్లతో సమీక్షా సమావేశం

**- నల్సా స్కీమ్స్‌ను సమర్ధవంతంగా నిర్వహించండి**

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

పారాలీగల్ వాలంటీర్ల తో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధాశ్రయం మరియు మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న




సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. నల్సా స్కీమ్స్ ను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి పేదవారికి న్యాయం అందలేదని బాధపడకూడదు అని అన్నారు. వివిధ చట్టాల పట్ల డిప్యూటీ కౌన్సిల్ పి నిరంజన్ రావు, న్యాయవాదులు జి. రామచంద్ర రెడ్డి, షాజహాన్ పర్వీన్, జి.సునంద, మెండు రాజమల్లు, పార్వతి, మహాలక్ష్మి ,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవం

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

స్థానిక భజనమందిర్ రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీ.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వియస్ఎన్ మూర్తి మాట్లాడుతూ... విజ్ఞాన శాస్త్రంలో డాక్టర్ సీ.వి రామన్ చేసిన ఆవిష్కరణలు గూర్చి విద్యార్థులకు వివరించారు. రామన్ ఎఫెక్ట్ మరియు కాంతి విక్షేపణ గూర్చి తెలిపి ఆయనకు బౌతికాశాస్త్రంలో నొబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఏ.జీ.ఎం శ్రీ జయప్రకాష్ మాట్లాడుతూ... విద్యార్థులు తమ విద్యని నూతన అవిష్కరణాలు చేసే విధంగా అభ్యసించాలని కోరారు. పాఠశాల కోఆర్డినేటర్ వెంకట్ మాట్లాడుతూ... విజ్ఞానరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయని, రేపటి ప్రపంచానికి అవసరాలు మారుతున్నాయని, మన అవిష్కరణాలు రేపటి అవసరాలకు అనుగుణంగా ఉండాలని అభిలాషిచారు. ఈ సందర్భంగా జరిగిన సైన్స్ఎక్స్పోలో విద్యార్థులు తమ నమూనాలను ప్రదర్శించారు. కాలుష్య నియంత్రణ యంత్రం, నీటి శుద్దీకరణ నమూనాలు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నమూనా మొదలగు ప్రాజెక్టులు చూపరులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రామకృష్ణ, ఇంఛార్జీలు హరికృష్ణ, స్రవంతి, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రెండో రోజూ అదే జోష్...

**- ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ట్రాఫిక్ ఎస్సై నరేష్**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

కొత్తగూడెం ప్రగతి మైదాన్ గ్రౌండ్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా జరుగుతోంది. జిల్లా స్థాయి క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ట్రాఫిక్ ఎస్సై నరేష్‌లు టాస్ వేసి రెండో రోజూ పోటీలను ప్రారంభించారు., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ పోటీల్లో వివిధ ప్రదేశాలనుండి 48 జట్లు పాల్గొంటున్నాయని, మొత్తం 12 రోజుల వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది చెప్పారు. క్రీడలు మన దైనందిన జీవితంలో భాగం కావాలని కోరారు,ముఖ్యంగా మన జిల్లా క్రీడలకు స్వర్గధామంగా ఉన్నదని,జిల్లా కలెక్టర్ ,ఎం ల్ ఏ,మంత్రులు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారు అని తెలిపారు. ఈ మధ్య అంతర్జాతీయ స్థాయిలో మహిళా క్రికెట్ ఆణిముత్యం



త్రిష మన జిల్లా వాసి కావడం మనకెంతో గర్వకారణమని మరియు ఎంతో మంది యువత కి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ టోర్నమెంట్ దిగ్విజయం కావాలని,నిర్వహకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తొలిరోజ మొదటి మ్యాచ్‌లో బాక్స్ 11 టీమ్, మ్యాచ్2లో వంగర్ 11 టీమ్, 3వ మ్యాచ్‌లో డాషింగ్ డైనమిక్స్ జట్టు, 4వ మ్యాచ్‌లో ఆర్ఆర్ యంగ్‌స్టార్స్ జట్టు, 5వ మ్యాచ్‌లో యంగ్‌స్టార్స్ జట్లు గెలుపొందాయి. రెండవరోజు జరిగిన మ్యాచ్‌లలో 6వ మ్యాచ్‌లో గణేష్ టెంపుల్ 11 జట్టు, 7వ మ్యాచ్‌లో ఆప్టిమ్స్ 11 వోన్ ద మ్యాచ్, 8వ మ్యాచ్‌లో స్టాలిన్ 11 జట్టు, 9వ మ్యాచ్‌లో ఫ్రెడ్స్ 11 టీమ్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హరీష్, నిరంజన్ కోచ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ ఆఫీసర్‌ను విచారణ చేసి చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

సింగరేణి మణుగూరు ఏరియాలో డ్యూటీ కి సంబంధం లేని ఇతర సివిల్ పనులు చేపించడం వల్ల అస్వస్థతకు గురై కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న పి వీరబాబు (ప్రైవేటు సెక్యూరిటీ గార్డెను) శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నాయకులు నాయకులు పరామర్శించారు. సంఘటనకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు సూరం ఐలయ్య, భూక్య రమేష్ ,గుగులోత్ సక్రంలు మాట్లాడుతూ... గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి ప్రస్తుతం పిట్ ఉండి మణుగూరు ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న పి వీరబాబును మరి కొంతమంది సెక్యూరిటీ గాడ్స్ పై మణుగూరు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కే శ్రీనివాసరావు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని, గురువారం నాడు మణుగూరు ఓసి 2 దగ్గర అటవీ ప్రాంతంలో సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ వారు చేయవలసిన పనులను ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లతో చేపించారని దీని ఫలితంగా పి వీరబాబుకి గతంలో సర్జరీ అయిన ప్రదేశంలో ఒత్తిడి పెరిగి తీవ్ర అస్వస్థకు గురి కావడంతో మణుగూరు ఏరియా హాస్పిటల్ నుండి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కు రిఫర్ చేసి వైద్యం చేస్తున్నట్లుగా సీఐటీయూ తెలిపారు. డ్యూటీకి సంబంధం లేని ఇతర పనులు చేపిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పి వీరబాబు కు పూర్తిగా తగ్గేవరకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, చికిత్స కాలానికి నష్టపరిహారం చెల్లించి మరియు వేతనం కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## బొగ్గు గని కార్మికులకు న్యాయ చైతన్య కార్యక్రమం

రుద్రంపూర్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:



శుక్రవారం జిల్లా న్యాయ సేవాదికారసంస్థ కార్యదర్శి జి.భానుమతి కొత్తగూడెం లో ఉన్న పి వి కే5 బొగ్గు గనినీ సందర్శించారు. అనంతరం బొగ్గు కొన్ని కార్మికులతో న్యాయ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఉన్న హక్కులు, చట్టాల పట్ల అవగాహన కల్పించారు. వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న బొగ్గు గని కార్మికులను న్యాయమూర్తి అభినందించారు. గని లోకి దిగి పని స్థలాలను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి, రక్షణ చర్యల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, బి రవీందర్,ఏజెంట్ పివికే 5 మైన్,, డాక్టర్ డాక్టర్ ఎం వి ఎన్ శ్యాంప్రసాద్ వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్,హుమాయున్ ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ, సీతారాం ఐఎన్టియుసి నాయకులు, వి కృష్ణవేణి,కె అనుపమ మైనింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయంగా ఆలోచించండి... శాస్త్రవేత్తలై సమాజానికి సేవ చేయండి.

రుద్రంపూర్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:




మోడ్రన్ ఇఖ్రా స్కూల్ రామవరం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ మానవ సమాజానికి చేస్తున్న మేలు గురించి చక్కగా వివరించారు. సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు, సార్ సి వి రామన్, ఎ బి జె అబ్దుల్ కలాం, సుభాష్ చంద్రబోస్, మేరీ విలీయం, చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. వారి భాట లో నడిచి దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ప్రయోగాలు ఆలోచింపజేసాయి. విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని గురించి తెలుపుతూ చేసిన నృత్యం గానం విద్యార్థులను అలరించాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, సరస్వతి, ప్రసన్న, విజయలక్ష్మి, జేఫీషా, అనితా తదితరులు పాల్గొన్నారు.

# చితికి పోతున్న చిన్నారుల జీవితాలు

**- వలస కార్మికుల కుటుంబ లలో జన్మించడమే ఈ చిన్నారులు చేసిన నేరమా**

**- కన్న తల్లితండ్రుల నిర్లక్షామ, పాలకుల పాపమా**

**- తరాలు మారిన తల రాతలు మారని వలస కూలీల పిల్లల జీవితాలు**

పాల్వంచ, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

"అది తెలీసి తెలియని బాల్యం... తమ తల్లిదండ్రులు ఎక్కడుంటే అక్కడే ఉండే చిన్నారులు వారు... ఆటపాటలతో గడిచిపోయే రోజులు... ఆకలేస్తే తల్లి పాలిస్తుంది... లేదా ఏదో ఒకటి కొనిపెడుతుంది.. వారికి అంతా వ్యత్యాసం ఏమీ తెలియదు.. ఎక్కడున్నా కానీ తల్లిదండ్రుల సంరక్షణలోనే ఉంటారు కాబట్టి... కానీ ఆ బాల్యం మొత్తం చితికిపోతోంది. తెలిసీ తెలియని వయస్సులో ఉన్న చిన్నారులు వారానికొక ఊరికి వెళ్లడం అక్కడ వారం పది రోజులు ఉండటం, అక్కడి నుంచి మళ్లీ వేరే ఊరికి వెళ్లడం ఇదే వారి జీవన విధానం. తల్లిదండ్రులకు స్థిర నివాసం లేకపోవడంతో పిల్లల భవిష్యత్తుకూడా అంధకారంగా మారుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు బడికి వెళ్లి విద్యాబుద్ధులు నేర్చుకునే పరిస్థితి కూడా లేకుండా పోయింది. వారు తెలిసీ తెలియని వయస్సులో తల్లిదండ్రులతో పాటు ఊళ్లు తిరుగుతూ అదే పనిని అలవాటు



చేసుకొని తమ బాల్యాన్ని, భవిష్యత్తును కూడా నాశనం చేసుకుంటున్నారు.

మనదేశం లో అనేక రాష్ట్ర ల్లో మనం తరచు రోడ్ల మీద చూస్తుంటాం ఒక రాష్ట్రం నుండి ఇంకో రాష్ట్రం కు వేల సంఖ్యల్లో రోడ్ల పక్కన కత్తులు,గొడ్డళ్లు వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తూ మన కంట పడుతున్నారు కొందరు వీరు వృత్తి రీత్యా ఒక్క ప్రాంతం లో నిలకడ గా ఉండకుండా దేశం లోని అనేక ప్రాంతాల్లో తిరుగుతు జీవనం కొనసాగిస్తుంటారు కానీ వీరు వీరితో పాటు చిన్న పిల్లలను సైతం వెంట పెట్టుకొని సంచారం కొనసాగిస్తున్నారు వీరు నెలకొక ప్రాంతంలో ఉండటం వలన పిల్లలు స్కూల్ కు పోయే అవకాశం లేదు కనుక వీరు అతి చిన్న వయస్సు నుండే చదువుకోకుండా బాల కార్మికులుగా మారిపోతున్నారు. ఈ చిన్నరులకు ఎటువంటి పౌష్ఠిక ఆహారం అందదు పైగా రోడ్ల వెంబటి నివసిస్తుండటం తో చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్నారు. ప్రభుత్వాలు పేద ప్రజలకు ఆహారం అందాలనే ఉద్దేశం తో పాటు దేశం లోని పేద ప్రజలకు, అదే విధంగా వలస కూలీలకు స్థిరనివాసం ఏర్పాటు చేసేలా, వారికి ఏదో ఒక జీవనోపాధి చూపించి వారి పిల్లలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.




# టీజీఎస్‌డబ్ల్యూఆర్ కళాశాలలో ముగిసిన క్రీడలు

పాల్వంచ, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలో టీ జి ఎస్ డబ్ల్యూ గురుకుల మహిళా డిగ్రీ కొత్తగూడెం కళాశాలలో శుక్రవారం నిర్వహించినటువంటి వార్షిక క్రీడా పోటీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగ పాల్గొని క్రీడా నైపుణ్యతను కనబరిచారు. క్రీడా స్ఫూర్తితో ఎంతో హోరాహోరీగా కొనసాగిన వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్ క్రీడలు.ఈ సందర్భంగా ముఖ్యాతిదిగా విచ్చేసిన డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ... పిల్లలు చాలా చక్కటి ప్రతిభ కనబరిచారని కొనియాడారు,కొంత మంది పిల్లలకు మన ఒలంపిక్ అసోసియేషన్ లో ఉన్న కోచెస్ తో ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసి వారి నైపుణ్యాన్ని పెంపొందించి, రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొనటానికి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు ,ఇంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలతో పాటు చదువులో కూడా రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఝూన్సీరాణి,వైస్ ప్రిన్సిపాల్ జస్విత,ప్రిన్సిపాల్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే

పాల్వంచ, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

టైలర్స్ డే సందర్భంగా విలియన్స్ ఓ ఓవై గారి పుట్టినరోజును పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తారీకు టైలర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీ. టైలర్ డేను పురస్కరించుకొని విలన్ చిత్రపటానికి పూలమాలలంకరించి టైలర్స్ జెండా వందనం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టైలర్స్ పాల్వంచ టైలర్ అసోసియేషన్ సంఘం ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్వంచ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్కే భాషా, టైలర్ అంతా ఐక్యంగా ఉండి మన హక్కులు కాపాడుకోవాలని కోరారు తర్వాత టైలర్స్ ఉపాధ్యక్షులు ఎస్ కే సైదులు గారు మాట్లాడుతూ టైలర్కి అసలు గుర్తింపు లేదు గవర్నమెంట్ వారు టైలర్లకు గుర్తింపు ఇచ్చి 50 సంవత్సరాలు దాటిన వారికి పెంచలని కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే తర్వాత తర్వాత టైలర్స్ కోశాధికారి ఎస్కే మీరా గారు మాట్లాడుతూ టైలర్స్ ఏదో టైలర్స్ డే రాగానే గుంపు గుడి ఐక్యత అనుకుంటున్నారు తప్ప తర్వాత ఎవరికి వారు విడిపోయి ఒకళ్ళు ఇదిగా ఉంటున్నారు కాబట్టి అందరం ఎక్కడైనా కలిసికట్టుగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బాబు టైలర్ సుప్రీం టైలర్ ఆర్ఎస్ కుమార్ డీలర్ సు అందరూ కలిసి వారి ఊరేగింపుగా ఊరేగించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాడిసశంకర్రావు బాబు డైలాగ్ వెంకటేశ్వర్లు ఎస్కే బాస ఎస్కే సైజులు ఎస్కే మేరా తదితరులు పాల్గొన్నారు.



# జూలూరుపాడులో ఘనంగా టైలర్స్ డే

జూలూరుపాడు, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:



టైలర్స్ డే దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రమైన జూలూరుపాడు లో టైలర్స్ అందరు కలిసి ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును సీనియర్ టైలర్స్ షేక్ జానీ మియా బాపట్ల పూర్ణచంద్రరావులు కట్ చేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఒకరికొకరు టైలర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు మొట్టమొదటిసారి కుట్టు మిషన్ కనుగొన్న ఎలియాస్ హోవే అధినాతన కుట్టు మిషన్ కనుగొన్న ఐజాక్ మెరిట్ సింగర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యనమనగండ్ల కోటేశ్వరరావు, ఏదులాపురం నాగుల మేర, కాకటి గోపి, కనపర్తి రామయ్య, దంసలపూరి నరసింహారావు, తోట కోటేశ్వరరావు, పుల్లయ్య, వేమూరి నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దుర్గామల్లేశ్వర స్వామి పాంచాహ్నిక దివ్య కల్యాణ మహోత్సవం

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:



ఈ నెల 24 నుంచి జరుగుతున్న శ్రీ దుర్గామల్లేవ్వర స్వామివారి పంచాహ్నిక దివ్య కల్యాణ మహోత్సవం శుక్రవారంతో ముగిసింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవాలయంలో ఐదు రోజుల పాటు ఈ వేడుకలు జరిగాయి. మంగళ వాయిద్యాలు, తీర్థపు బిందె, నిత్యార్చనలు, ప్రాత:కాల పూజలు, హోమాలు, విశేష హోమాలు, జయాది హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం వసంతోత్సవం, అవభ్రుదము, త్రిశూల స్నానములు, అనంతరం ద్వజారోహణం, తీర్ధ ప్రసాద వినియోగ కార్యక్రమాలు జరిగాయి.

# శ్రీచైతన్య పాఠశాలలో సైన్స్‌డే

పాల్వంచ, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు వారి వారి ప్రతిభనుపయోగించి అద్భుతమైన సైన్స్ ప్రాజెక్టులను రూపొందించారు. దాదాపుగా 100కుపైగా ప్రొడెక్టులు రూపొందిండం విశేషం. టెస్లా కాయిల్, పెండ్యూలమ్, హైడాలక్ బ్రేక్, వాటర్ లెవల్ ఇండికేటర్, రైర్ అలారమ్, బ్లడ్ గ్రూప్స్, మనకు అనారోగ్యం ఎందుకు కలుగుతుంది బ్లడ్ సర్క్యులేషన్ హ్యూమన్ హార్ట్, సిగరెట్ తాగడం వల్ల కలిగే హానీలు, వాటర్ ప్యూరిఫికేషన్, సబ్బు తయారీ విధానం, డెన్సిటీ ఎక్స్పరిమెంట్ విద్యుత్ తయారీ పెన్సిల్ ఉపయోగించి, అప్లికేషన్స్ ఆఫ్గనామిస్ట్, గ్రీడైమెక్షనల్ రకారాలు, మ్యాప్స్ పడిల్, పైథాగారస్ సిద్ధాంతం, చంద్రయాన్3. ఎర్త్ క్వేక్ అలారం, ఎలక్ట్రానిక్టింగ్ మెషిన్, సోలార్ ఎనర్జి షవర్ స్టేషన్, థర్మల్ పవర్ స్టేషన్ తదితర వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. పద్మ, కెమిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ జె. మాధవి విచ్చేసి విద్యార్థుల మొక్క ప్రాజెక్టులను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ్య, డీన్ మధు, సి ఇంచార్జ్ నాగబాబు, ప్రైమరీ ఇంచార్జ్ రేణుక, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జూలూరుపాడు, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:



జాతీయ సైన్స్ దినోత్సవం సివి రామన్ ఎఫెక్ట్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ప్రాజెక్ట్ ఎక్స్పెరిమెంట్స్ ను తయారు చేశారు తయారు చేసిన వాటి గురించి విఫలంగా వివరించారు ఎక్స్పరిమెంట్లు చూసిన ఉపాధ్యాయ బృందం విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించారు విద్యార్థులను అభినందించారు అదేవిధంగా విద్యార్థులకు క్విజ్ ఎస్సె రైటింగ్ డిబేట్ కాంపిటీషన్ డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు సైన్స్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అభినందించిన వారిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, రిటైర్డ్ సిఐ సిహెచ్ సుబ్బారావు, కృష్ణ నాయక్, జివిఆర్ ప్రసాద్, కే లలిత, రామనాథం, వెంకటేశ్వర్లు, సునీత, శకుంతల, గురుమూర్తి, ఉమామహేశ్వరి, ఉదయ్, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల్లో బీఎస్‌రావు II జట్టు ఘన విజయం

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:



రామవరం సాధన గ్రౌండ్‌లో స్నేహితుడి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో యంగ్‌స్టార్ (ఆర్‌ఆర్) జట్టుపై బీఎస్‌రావు11 జట్టు ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బీఎస్‌రావు జట్టు కెప్టెన్ నవీన్ ఆధ్వర్యంలో విజయం సాధించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులను అభినందించారు.

# రెండవ రోజు కొనసాగిన నిరసన

పాల్వంచ, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

పాల్వంచ ఎన్ఎండిసి ప్లాంట్ గేట్ ముందు ఈ రోజు రెండవ రోజు కూడా కార్మికులు నల్ల బ్యాడ్జీలతో, యూనియన్ జెండాలతో నిరసన తెలిపారు. పే రివిజన్ వెంటనే ప్రకటించాలని,పాల్వంచ యూనిట్ ను పునరుద్ధరణ చేపట్టాలని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సెక్రటరీ బాలు నాయక్, ఉపాధ్యక్షుడు వీరభద్రం, జాయింట్ సెక్రటరీ అగరత్తయ్య నాగేశ్వరరావు లక్ష్మణ్ లాలేంధర్, సుబ్రహ్మణ్యం సి ఐ టీ యు ఉపేష్, మహిళా కార్మికులు రుక్యా ,శీనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావిస్తాం...

- త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తాం

- సమిష్టిగా పోరాడి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం

- టియుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ

- ఉద్యమం ద్వారానే ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం: ఆకుతోట ఆదినారాయణ

- జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం పోరాడుదాం:పల్లా కొండల్ రావు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి రాష్ట్ర స్థాయిలోకూడా తాము కొట్లాడుతామని టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ తెలిపారు. శుక్రవారం జెడ్పి అతిధిగ్రహంలోజరిగిన జిల్లా కేంద్ర పాత్రికేయుల ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు దశబ్ధాల తరువాత గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేస్తూజివోను జారీ చేసి స్థలాన్ని కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం వాటిని మంజూరు చేయకుండా కాలయపన చేయాడాన్ని ఆయన అభ్యంతరం పెట్టారు. రాష్ట్రంలోని జర్నలిస్టులంతా ఖమ్మం వైపు చూస్తున్నారని సమాచార శాఖ మంత్రి ఈ జిల్లాకు చెందిన వారైనప్పటికి జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. సమాజహితం కోసం సేవలు అందిస్తున్న జర్నలిస్టులు నిరుపేదలు అయినప్పటికి వారికి ఉచితంగా భూమి ఇవ్వడం లేదని ప్రభుత్వ మార్కెట్ విలువకే జర్నలిస్టులు భూమిని కొనుకుంటున్నారనే విషయాన్ని మంత్రులు విస్మరించరాదన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు అందులో కీలక శాఖలు కలిగిన ఈజిల్లాలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపకపోవడం బాధకరమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని కూడా పొందిపర్చినందునా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి జర్నలిస్టుల పక్షపాతిగా నిలవాలని ఆయన సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు పై ఇంకా లోతుగా ఆధ్యాయం చేయాల్సిన అవసరం ఉందని, అయినప్పటికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి ఇళ్ళ స్థలాలు ఇతర అంశాలపై త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తామన్నారు. మంత్రులు దిగివచ్చి జర్నలిస్టులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే మంత్రులను జర్నలిస్టుల కుటుంబాలు గుండెలో పెట్టుకుంటారని లేదంటే ఆందోళన బాట పట్టుతామన్నారు చరిత్రలో పోరాటం చేయకుండా ఏ సమస్య పరిష్కారం



కాలేదనే నగ్న సత్యాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఖమ్మం నగర జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులదరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలనే డిమాండ్ తో ప్రత్యక్ష కార్యచరణకు జర్నలిస్టులంతా సిద్దం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మీడియా అకాడమి చైర్మన్ గా కె శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్నప్పటికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమవైపే పయనిస్తామన్నారు. ఇళ్ళ స్థలాలతో పాటు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు ఇతర సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. జర్నలిస్టులంతా ఐకమై లక్ష్యం వైపు పయనించాలన్నారు.

టియుడబ్ల్యుజె టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించేందుకు దశలవారిగా పోరాటమే శరణ్యమన్నారు. ఖమ్మంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరికి కూడా ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టుల్లో అర్హులైనవారందరికి హౌజింగ్ సోసైటీ సభ్యత్వం ఇవ్వాలని సూచించారు. కొంత మందిని హౌజింగ్ సోసైటిని చంపాలని చూస్తున్నారని కాని జర్నలిస్టులంతా కలిసి ఈ సోసైటిని రక్షించుకోవాలని కోరారు.

టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి చాలా సార్లు మంత్రులను కలిశామని అయినప్పటికి పట్టించుకోవడం లేదని, సుప్రీంకోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేస్తున్నందునా ఉద్యమబాట పట్టడమే సరైన మార్గమని ఆయన అన్నారు. ఖమ్మం నగరంతో జిల్లాలోని అన్ని మండలాల విలేఖర్ల సమస్యపై కూడా అన్ని యూనియన్లు కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు.

టియుడబ్ల్యుజె ఐజెయు ఖమ్మంజిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు. రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి ఉపాధ్యక్షులు మైసా పాపారావు, కోశాధికారి వై సాంబశివరావు, డైరెక్టర్ పి వి సత్యనారాయణతో పాటు పాత్రికేయ మిత్రులు మైనోద్దిన్, నామ పురుషోత్తం, పసుపులేటి సత్యనారాయణ, ఎం ఉపేందర్, గుద్దేట్టి రమేశ్ బాబు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, కళ్యాణ చక్రవర్తి, గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

బోనకల్. ప్రభాతవార్త :

మండల పరిధిలోని రావినూతల ఉన్నత పాఠశాల యందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క సృజనాత్మకతను వెలికి తీయటానికి పిల్లలు తయారుచేసిన వివిధ రకాలైన సైన్స్ పరికరాలను ప్రదర్శించారు అనంతరం పిల్లలకు క్విజ్ పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సిహెచ్ కోటేశ్వరావు పి సరస్వతి జీవశాస్త్ర ఉపాధ్యాయులు వి ప్రమీల, ఐ జ్యోతి మొదలగు వారు పాల్గొన్నారు ఈ కార్యక్రమానంతరం పిల్లలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.



## ఆదర్శంగా పనిచేసే ఉద్యోగి అందరి మన్ననలు పొందుతారు

- ఎంఈఓ దామాల పుల్లయ్య

బోనకల్. ప్రభాతవార్త :

ఆదర్శంగా పనిచేసే ఉద్యోగి అందరి మన్ననలను పొందుతారని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య తెలిపారు. స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన చిరునోముల ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాసంశెట్టి అంజయ్య ఉద్యోగ విరమణ సభలో ఆయన మాట్లాడుతూ నిత్యం విద్యార్థుల కోసం ఆయన కష్టపడి పని చేశారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందే చివరి వరకు పాఠశాలకు వచ్చి విద్యాబోధనలోనే నిమగ్నమైన అంజయ్య అందరికీ ఆదర్శం అన్నారు. నైతిక విలువలను పాటిస్తూ ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన ఆయన స్ఫూర్తి, పనితనం నిబద్ధతకు నిదర్శనం అన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు బంధువులు స్నేహితులు అంజయ్యను ఘనంగా సన్మానించారు. పింఛన్ బెన్ఫిట్ ధ్రువపత్రాలను ఎంఈఓ ఉద్యోగ విరమణ సభలో అందజేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంజయ్య సేవా దృక్పథాన్ని గుర్తుచేస్తూ ఉద్యోగ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, పి ఆర్ టి యు జిల్లా మండల నాయకులు వల్లం కొండ రాంబాబు, గుగులోతు రామకృష్ణ రంగారావు, సదా బాబు, కర్నాటి కవిత, కొనకంచి రామ్మోహన్, మద్దినేని వెంకటేశ్వరరావు, కొమ్ము శ్రీనివాసరావు చింతల రవికుమార్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రచార రథాలు ప్రారంభం

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన శ్రీవకుళామాత స్టేడియం( స్వామివారా కల్యాణ మండపం) ఈనెల ఏడోతేదీన ప్రారంభించనున్నారు. ఈమేరకు వివిధ గ్రామాలకు ప్రచారం నిమిత్తం ఏర్పాటుచేసిన రథాలను శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, దాత తుళ్లూరి కోటేశ్వరరావు, నిర్మలకుమారి దంపతుల తరపు వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఉప్పల జయదేవ్‌శర్మ, ఎల్‌వీ. నారాయణరెడ్డి పాల్గొన్నారు.



## కొర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాల నందు సైన్స్ దినోత్సవం

కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కొర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాల నందు సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. విజయ్‌కుమార్, ఎస్. కృష్ణబాబు, శ్రీనివాసరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఏ. చక్రవర్తి జాతీయ సైన్స్ దినోత్సవం గురించి వివరించారు. 7వ తరగతి విద్యార్థి ఎం. హరిచందన్ పెరిస్కోపు విద్యుత్ బెల్ తదితర వాటిని తయారుచేసి వాటి ఉపయోగాలు వివరించాడు. ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.



# ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**
**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:**

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షలపై సీఎస్ మాట్లాడుతూ... మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం



కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లో నుంచి పోలీస్ స్టేషన్లకు



చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసుబందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్ష ల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 9,255 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 10,003 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ సంవత్సరం కొత్తగా ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గాను చీఫ్ సూపరిడెంట్ అధికారులు 36 మంది అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు 13 మంది, డిపార్ట్మెంట్ అధికారులు 36 మంది, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, కస్టోడియన్ అధికారులు 5 గురు, ఇన్విజిలేటర్లు 550 మంది మరియు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. విధులు నిర్వహించే చీఫ్ సూపర్డెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కస్టోడియన్ అధికారులు మరియు డిపార్ట్మెంట్ అధికారులకు ఈరోజు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి గాను 72 మంది ఏఎన్ఎం లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి, ఎన్పీడీసీఎల్ ఎస్సీ మహేందర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు అడ్డుకున్న రైతులు

**సర్వీసు రోడ్డు వేసే అంతవరకు పనులు అడ్డగిస్తాం**
**రైతులకు సర్ది చెప్పిన కల్లూరు ఆర్డీవో**

**సత్తుపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



ఖమ్మం టు దేవరపల్లి వరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ( ఎన్ హెచ్ ఎ ఐ ) గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పచ్చటి పొలాల మధ్య 163 కిలోమీటర్ల దూరం నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు సత్తుపల్లి మండలం సదాశివుని పాలెం గ్రామం వద్ద రైతులు సర్వేస్ రోడ్డు నిర్మించేంతవరకు పనులు జరగనీయమని శుక్రవారం అడ్డుకోవడం జరిగింది. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులు పొలాల మధ్యలో నిర్మించడం మూలంగా పంట చేతికి వచ్చిన సమయంలో అట్టి పంటలను ఇంటికి తీసుకురావడానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోయేటప్పటికి తాము పండించిన గింజలను ఇంటికి ఎలా తీసుకురావాలని రైతులు గత కొన్ని రోజుల నుంచి తీవ్ర ఆందోళన గురవుతున్నారు. రోడ్డు మధ్యలో అక్కడక్కడ అండర్ ప్రాస్ బ్రిడ్జిలు కేవలం ఎనిమిది అడుగుల ఎత్తులో నిర్మించడం వలన తాము పండించిన గింజలను ట్రాక్టర్ మీద తీసుకురావడానికి గాని వరిగడ్డిమోపులను ఎడ్ల బండ్ల మీద గాని ట్రాక్టర్ మీద గాని తీసుకురావడానికి గాని ఈ అండర్ పాస్ బ్రిడ్జిలు వల్లవీలు పడదని మాకు హైవే రోడ్డుకి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని పలుసార్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. మరలా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురామిరెడ్డి దృష్టికికూడా తీసుకెళ్లడంతో ఎంపీ సూచనల మేరకు శుక్రవారం సదాశివుని పాలెం వద్ద నడుస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు రైతులు అడ్డగిచ్చిన ప్రదేశం వద్దకు కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు బృందం రావడం జరిగింది. రైతులు తమ పంట పొలాల్లో పండించిన పంటలను ఇళ్ళకు తీసుకెళ్లడానికి నానా అవస్థలు పడవలసి వస్తుందని ఈ సమస్య పరిష్కారం కావాలంటే సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆర్డిఓ కి మరియు నేషనల్ అథారిటీ ఆఫ్ అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లడం జరిగింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్న ఆర్డీవో రాజేంద్ర గౌడ్ జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లి రైతులు సమస్యలు పరిష్కారం అయ్యే దిస్కా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**-ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్దే జిల్లా పోలీసుల ప్రధాన ధ్యేయం**
**-ఎస్పీ రోహిత్ రాజు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ములకపాడు క్రీడా మైదానంలో మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. నాలుగు రోజులు పాటు జరగనున్న ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 54 టీమ్ లు పాల్గొననున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ..ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంత యువత కోసమే సుమారుగా రూ. 2కోట్ల వ్యయంతో పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే స్పోర్ట్స్



కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామని తెలియజేశారు. దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి, జిల్లాకి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు . ఇటీవల అండర్ 19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇండియా కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొంగిడి త్రిష కూడా మన జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. క్రీడాకారులందరూ అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం పోక్సో కేసులలోని నిందితులకు ప్రస్తుత చట్టాలప్రకారం ఏ విధమైన శిక్షలు అమలు అవుతున్నాయో వివరించారు. ఈ వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంటును అద్భుతంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను మరియు భద్రాచలం ఏఎస్పీని అభినందించారు. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్‌పరితోష్ పంకజ్, ఏఎస్పీ భద్రాచలం విక్రాంత్ సింగ్, 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్, దుమ్ముగూడెం సిఐ అశోక్, ఎస్సైలు వెంకటప్పయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పాల్వంచ, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:**

వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.



శుక్రవారం పాల్వంచలోని నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న ఐటిఐ విద్యార్థుల కు ధ్రువీకరణ పత్రాలు



అందజేయు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని అన్ని తరగతి గదులను పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ... శిక్షణ ఎలా ఉంది, ఏ కోర్స్ శిక్షణ తీసుకుంటున్నారు అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల స్థాపన ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చని ఆయన అన్నారు. పదవ తరగతి తర్వాత ఐదు సంవత్సరాల పాటు విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు అని, అలాంటి వారికి తక్షణ ఉపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. ఇది వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందన్నారు. ప్రపంచంలో పెరుగుతున్న సరాలకు అనుగుణంగా సాంకేతిక సిబ్బంది డిమాండ్ బాగా ఉందని, విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు మరియు శిక్షణ పూర్తి చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి అయిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# యస్‌బిఐటిలో ఆలోచింపజేసిన జిల్లా స్థాయి ఐడియాథాన్

## కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

నేటి సమాజంలో మనం చూసేవన్నీ ఒక్కపుడు ఆలోచనలతోనే మొదలైయ్యాయని కలెక్టర్ ముజమీలాఖాన్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం యస్.బి.ఐ.టి కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ... గతంలో వనరుల కొరత వల్ల ఆలోచనలు అమలుకు నోచుకోలేకపోయాయని, ఇపుడు ఆ పరిస్థితులు లేవని, ఇంటర్నెట్ యుగంలో ప్రపంచం ఓ కుగ్రామంలా మారిందని వారు తెలియజేసారు. వచ్చిన ఆలోచన పై పట్టుదలతో అడుగులు వేస్తే విజయం సిద్దిస్తుందని వారు సూచించారు. మానవ మేధస్సు ఓ కర్మాగారమని, ఆలోచనలు అందునుంచి ఉద్భవించే అద్భుతాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ... ఓ అద్భుతమైన ఆలోచన ప్రపంచ గతినే మారుస్తుందని, ఇంటర్నెట్ అందుకు సాక్ష్యం అని వారు గుర్తుచేసారు. ఈ తరం విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రానున్న రోజులలో అద్భుతాలు సృష్టించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. తెలంగాణా



అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఐడియాథాన్ స్పందనతో సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఎన్నో ఆలోచనలు పుట్టుకొచ్చాయని టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్ తెలిపారు. పర్యావరణం, ఆరోగ్యం, విద్య, జీవనవిధానం మరియు వ్యవసాయ రంగాల పై వివిధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రజెంటేషన్స్ భావితరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. జిల్లాస్థాయిలో 10 కళాశాలలు పాల్గొనగా 313 ఆలోచనలను పంపారని, అందులో 56 ఎంపిక చేయగా 186 మంది విద్యార్థులు పాల్గొనినట్లు పాజెక్ట్ మేనేజర్ బి. బాలుప్రవరాఖ్య తెలిపారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన టీమ్ను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారని వారు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి , ప్రిన్సిపల్ జి. రాజ్ కుమార్ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్ మ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్, ప్రాజెక్ట్ మేనేజర్ బి. బాలుప్రవరాఖ్య, హెడొల్డ్ హై ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ యన్. అర్జున్, గేమిఫైంగ్ ఎడ్యుకేషన్ ఫౌండర్ శ్రీరామ్ సంకీర్త్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జి స్పూర్తి, అశ్వని, హరిణి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

నేడు విద్యుత్ ఉపకేంద్రంలో మంచు కొండ ఫీడర్ నందు మెయింటినెన్స్ నిమిత్తం సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ పోలూరు సతీష్ తెలిపారు, 33/11 కేవీ పురస్కరించుకొని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు, మరమ్మతుల వలన పాపటపల్లి, చిమ్మపూడి ఏరియాలో నివసిస్తున్న వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం నగరంలోని మమతా రోడ్డు 132 కెవి విద్యుత్ సబ్స్టేషన్ మరమ్మతను దృష్టిలో పెట్టుకొని శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఆపరేషన్ చావా లక్ష్మణరావు తెలిపారు, ఉదయం 8 గంటల నుండి 12 వరకు మమతా రోడ్డు వైరా రోడ్డు రాఘవేంద్ర నగర్ మధురానగర్ గొల్లగూడెం రోడ్డు శ్రీనగర్ కాలనీలో రోడ్డు సెక్షన్ పరిధిలోని సరఫరా ఉండదని పేర్కొన్నారు వినియోగదారులు సహకరించాలని కోరారు

# న్యూవిజన్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

సర్ చంద్రశేఖర వెంకటరామన్ కాంతి విక్షేపణం పరిశోధనకు నోబుల్ బహుమతి పొందిన శుభదినాన నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ యం.డి. అబాద్ అలీ తెలిపారు. ముందుగా సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో తయారు చేసిన భౌతిక, రసాయనక, జీవశాస్త్రాల నమూనాల ప్రదర్శనను ప్రారంభించి తిలకించారు. విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు. ప్రపంచం వేగంగా ముందుకు వెళ్ళడానికి శాస్త్రపరిజ్ఞానమే ముఖ్య కారణమనీ, కొత్త ఆవిష్కరణలకు విద్యార్థి దశలోనే భీజం పడాలనీ, పాఠశాలలోని ప్రతి తరగతి గది ఒక ప్రయోగశాలగా మారినప్పుడే సి.వి. రామన్ లాంటి మేధావులు జన్మిస్తారని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన భౌతిక,



రసాయన, జీవశాస్త్రముల నమూనాలు ఆకట్టుకున్నాయి. సంస్క ృతిలో దాగిన శాస్త్ర పరిజ్ఞానాన్ని తెలుపుతూ చిన్నారి సహస్ర ప్రదర్శించిన నృత్యరూపకం అలరించింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, క్విజ్ పోటీల విజేతలకు, ఉత్తమ నమూనాల ప్రదర్శనలకు బహుమతులు అందిచారు. కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ సి.హెచ్. కార్తీక్, ప్రిన్సిపాల్ యం.డి. అబాద్ అలీ, సామన్యశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మీ, లతీఫ్ పాష, ఎల్.ఎన్.సిద్దార్థ, కళ్యాణి, సబిహ, ఉష, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విలువల ఖని బాబు రాజేంద్ర ప్రసాద్

## జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

బాబు రాజేంద్రప్రసాద్ దేశంలో కెల్లా అత్యున్నతమైన విజ్ఞాన విలువల గని అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావున్నారు. డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 62వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ప్రసంగించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత



విలువలు ప్రదర్శించి దేశ, విదేశీ ప్రముఖుల ప్రశంసలు అందుకున్న గొప్ప యోధుడు బాబూ రాజేంద్రప్రసాద్ చిరస్మరణీయుడు అని కొని ఆడారు. డాక్టర్ బాబురాజేంద్రప్రసాద్ భారతీయ రాజాకీయ నాయకునిగా, భారత జాతీయ కాంగ్రెస్ లో స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేరి, బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగినారని, అన్నారు. కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా, సేవాదళ్, మైనారిటీ అద్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న, చామకూరి వెంకట నారాయణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, గజ్జెల్లి వెంకన్న, నగర ఓ బి సి సెల్ ఎస్ టి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, శంకర్ నాయక్, భూక్యా సురేష్ నాయక్, ఆలే సాయికిరణ్, నూకారపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# త్రివేణిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 28, ప్రభాత వార్త:**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్ ఆహార పదార్థాల కల్తీ నివారణ శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్ ఇంకా అనేక రకాలైన జీవనమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. త్రివేణి ప్రైమరీ విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ కి ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ ఆఫీసర్ జగదీష్ , కృష్ణవేణి కాలేజీ ఐఐటి కెమిస్ట్రీ ఉపాధ్యాయులు లక్ష్మణ్ పాల్గొని చిన్నారులు చేసిన సైన్స్ నమూనాలను ఆసక్తి గా తిలకించారు. త్రివేణి హైస్కూల్ విద్యార్థులు చేసిన నమూనాలను చూడటానికి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి , కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ముస్తఫా, అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విది నిర్వహణలో ఉద్యోగ విరమణ సహజం

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



సుదీర్ఘకాలం విధి నిర్వహణలో పని చేసిన ఉద్యో గులు పదవి విరమణ పొందడం సహజమని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు అన్నారు, ఖమ్మం పోలీసు కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో వివిధ విభాగాల్లో బాధ్యతాయుతమైన విధులు నిర్వహించి సమర్థవంతంగా పనిచేశారని కొనియాడారు, పోలీసు వృత్తి కత్తి మీద స్వాము లాంటిదని ఎనలేని సేవలతో పాటు అధికారుల మన్ననలు పొందడం అదృష్టం అన్నారు, విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించి ఉద్యోగ బాధ్యతలు నుంచి వెళుతున్న అధికారులు సిబ్బందిని సన్మానించారు, పదవి విరమణ పొందిన వారందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ వారి బావి జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు, ఉద్యోగ విరమణ పొందిన వారిలో కెసిఆర్ ఎస్సై ఎల్ శ్రీనివాసరావు ,ఏ ఆర్ ఎస్ ఐ కే మైసయ్య ,ఎస్ వీరస్వామి, ఏఎస్ఐ ఎండి అజ్మతుల్లా, సన్మానం స్వీకరించారు, ఈ కార్యక్రమంలో అదనపు డీసి పీలు ఏ నరేష్ కుమార్ ,జి ప్రసాదరావు, కుమారస్వామి, ఏ ఆర్ ఏ సి పి ,సుశీల్ సింగ్ నరసయ్య, నారాయణ ,పోలీస్ రాష్ట్ర అసోసియేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ,మోహన్ రావు, పంతులు ,పాల్గొన్నారు

# మణుగూరు ఏరియాలో 111 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలి**

**- పవర్‌డిమాండ్‌ను బట్టి విద్యుత్ సంస్థలకు బొగ్గు సరఫరా**

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఫిబ్రవరి మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11 లక్షల16వేల 500 లక్షల టన్నులకు గాను 12లక్షల 38వేల 43 లక్షల టన్నులు సాధించి ఏరియాలో 111 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదుచేసినట్లు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. గడిచిన మాసంలో మణుగూరు ఏరియా 111 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరిలో ఏరియా 11లక్షల 79వేల 815 టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఓవర్ బర్డెన్ డిపార్ట్‌మెంట్‌లగా 14 లక్షల కూయబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 13లక్షల 53వేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి 97శాతం నమోదు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలన్నారు. ప్రతిరోజు బీటీపీఎస్‌కు సుమారు 15వేల టన్నులు, 8 నుంచి 9వ్యాగన్ల ద్వారా బొగ్గు సరఫరా జరుగుతుందన్నారు. పవర్ డిమాండ్‌ను బట్టి విద్యుత్ సంస్థలకు కోల్ సరఫరా చేస్తున్నామన్నారు. లోకల్ లారీలకు కూడా ఇబ్బంది లేకుండా బొగ్గు లోడింగ్ ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. మణుగూరు ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషిచేస్తున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బాబురాజ్, ఏరియా ఆస్పత్రి సూరింటెండెంట్ డాక్టర్ శేషగిరిరావు, సీనియర్ పీవో శ్రీనివాసరావులు పాల్గొన్నారు.




# రహదారి సమస్యను పరిష్కరించండి

పినపాక ప్రభాతవార్త ఫిబ్రవరి 28:





అధికారులకు వినతిపత్రం అందజేసిన బాధితులు.గత కొన్ని సంవత్సరాల నుంచి తాము నడుస్తున్న దారిని కొంతమంది అడ్డగించి రహదారికి అడ్డంగా కంచే వేశరని తమ రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ,మండల పరిధిలోని జానంపేట పంచాయతీ ముకుందాపురం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాల సభ్యులు స్థానిక తహసిల్దార్ అద్దంకి నరేష్,ఎంపీడీవో సునీల్,ఎంపీఓ వెంకటేశ్వరావును శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రహదారి సమస్య తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న,సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బా గోవర్ధన్ ముకుందాపురం గ్రామ బాధితుల న్యాయమైన సమస్యకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ గతంలో ఇదే రహదారిని ఉపాధి హామీలో రోడ్డు పోయడం జరిగిందని,అదేవిదంగా గ్రామపంచాయతీ నిధులనుండి గ్రావెల్ సైతం పోయడం జరిగింది అని తెలిపారు.కానీ ఒకరి ఇద్దరు వ్యక్తులు వారిని ఆ రహదారి గుండా నడవకుండా ఉంచేందుకు రహదారి కి అడ్డంగా కంచవేశారని వారికి న్యాయం చేయాలని అధికారులను కోరారు. సుమారు 20 కుటుంబాల వారు అదే రహదారి గుండా నడుస్తున్నారని తెలిపారు.అధికారులు స్పందించి రహదారి సమస్య పరిష్కరించాలని ముకుదాపురం గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, ముకుందాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల సౌలభ్యం కొరకు హెల్త్‌క్యాంప్‌లు

**- మణుగూరు మండలం పగిడేరు మెగా హెల్త్‌క్యాంప్‌లో ఐటీడీఏ పీవో బి.రాహుల్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 :



మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజనప్రజల సౌలభ్యం కొరకు మెగా హెల్త్‌క్యాంప్‌లు ఏర్పాటుచేయడం జరుగుతుందని, ముఖ్యంగా గర్భిణీస్త్రీలు, ప్రాణాంతకమైన వ్యాధులకు వైద్యం చేయించుకోలేని గిరిజనులకు హెల్త్‌క్యాంప్‌లు ఎంతో దోహదం చేస్తాయని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఐటీడీఏ, వైద్యఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్యమిషన్ పథకం ద్వారా ఏర్పాటుచేసిన మెగా హెల్త్‌క్యాంప్‌ను సందర్శించి మాట్లాడారు. కొండకోనల్లో నివసించే ఆదివాసీ గిరిజనులకు కార్పోరేట్‌స్థాయిలో వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి దానికి సంబంధించిన మందులు అందజేసి ప్రమాదకరమైన జబ్బులను నయంచేసేందుకు హెల్త్‌క్యాంప్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రత్యేకవైద్యనిపుణులచే వివిధరకాల స్కానింగ్‌లు, వైద్యపరీక్షలు చేసి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో అన్నిరకాల వైద్యపరీక్షలు నిర్వహించి 460మందికి మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అధికారి బాలాజీనాయక్, డాక్టర్లు నిషాంత్, సాత్విక, సంజీవరావు, విజయ్, రాజశేఖర్, విక్టర్, ఖిల్లా, శైలేష్, వైద్యసిబ్బంది పాయం శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, లింగానాయక్, రాముడు, రవి, వెంకన్న, వాణి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు పదాలు తప్పులు లేకుండారాసేలా చర్యలు తీసుకోవాలి

**- మణుగూరులో గిరిజనసంక్షేమశాఖ పాఠశాలను పరిశీలించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 :



ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలు రాసేపదాలు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఐటీడీఏపీవో బి.రాహుల్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలోని గుట్టమల్లారం గిరిజనసంక్షేమశాఖ ఇంగ్లీష్ మోడల్‌జీపీఎస్ పాఠశాలను, పగిడేరు ఎస్టీకాలనీలో ఉన్న జీపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి పిల్లల చేతిరాతను పరిశీలించారు. ప్రభుత్వం గిరిజన పిల్లల విద్యను బలోపేతం చేసేందుకు ఎన్నో సంస్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతిఒక్క ఉపాధ్యాయుడు ప్రత్యేక బాధ్యత తీసుకొని కనీసం పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో తమపేర్లు తప్పులేకుండా రాసుకునేలా చూడాలన్నారు. కొంతమంది చిన్నారులు ఇంగ్లీషు, తెలుగులో తమ పేర్లు రాసుకోలేని పరిస్థితి ఉందన్నారు. సరిగ్గా రాయడం, చదవడంలో వెనుకబడిఉన్న పిల్లల పట్ల ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. ఎస్‌సీఆర్‌పీల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, జీపీఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలకు ఏవిధంగా బోధిస్తున్నారన్నదాన్ని ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. ఉద్దీపకం వర్క్‌బుక్స్‌లో విద్యార్థులకు తప్పనిసరిగా వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో మహా అన్నదానం

**- ముఖ్య అతిథిగా హాజరైన సిఐ వెంకటేశ్వరావు**

పినపాక ప్రభాతవార్త ఫిబ్రవరి 28:



మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బందారు బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం సామాజిక ఐక్యతకు చిహ్నమని,ప్రజలంతా సమతా భావంతో సహబంతి భోజనం చేయడం ఆరోగ్యకర సమాజానికి దర్పణమని సి ఐ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కార్యక్రమానికి హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బందారు నరేందర్,ఆలయ కమిటీ సభ్యులు,పలు శాఖల అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ముస్లింలకు షిఫ్ట్‌మార్పుకు అవకాశం కల్పించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో రంజాన్ మాసంవేళల్లో ముస్లింలకు షిఫ్ట్‌మార్పులకు అవకాశం కల్పించాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెళ్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియాలోని గనులు, డిపార్టుమెంట్లలో ఉపవాసాలు చేసే ముస్లింకార్మికులకు ఫ్రీ, జనరల్ షిఫ్టుల్లో విధులు చేసుకునే అవకాశం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపంచముఖ వేదగాయత్రిమాతకు ప్రత్యేకపూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 :

మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీపంచముఖ వేదగాయత్రిమాత అమ్మవారి ఆలయంలో 17వ వార్షిక బ్రహ్మోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీపంచముఖ వేదగాయత్రిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి శాంతికళ్యాణమహోత్సవం, పల్లకిసేవ కార్యక్రమాలను అంగరంగవైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయవ్యవస్థాపక ధర్మకర్త బ్రహ్మశ్రీదయానిధి అక్కినపల్లి వసంతాచార్యులు, ఆలయఅర్చకులు అక్కినేపల్లి ప్రదీప్‌శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సైన్స్ దినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు నందు శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సీవీరామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం ఆర్.కళ్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రెజోనెన్స్ శ్రీనగర్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు

**- కార్యక్రమానికి హాజరైన హార్టికల్చర్ సెరికల్చర్ డిప్యూటి డైరెక్టర్ యం.వి.మధుసూధన్**

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 28, ప్రభాత వార్త:**

శ్రీనగర్ కాలనీలో లోని రెజొనెన్స్ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ డే దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హార్టికల్చర్ సెరికల్చర్ డిప్యూటి డైరెక్టర్ యం.వి.మధుసూధన్ స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి దేశఅభివృద్ధికి దిక్సూచి కావాలని తెలియజేస్తూ సర్ సి.వి.రామన్ భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకవెళ్ళి 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసి 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందించారాని పేర్కొన్నారు. భారత శాస్త్రవేత్తల మేధస్సు అమోఘం అంటూ భారతదేశ ఆవిష్కరణలకు ప్రపంచంలో గొప్ప గౌరవం ఉందంటూ విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్స్‌కు తీసుకవెళ్ళి ప్రత్యక్ష అనుభూతిని కల్పించుటకు హార్టికల్చర్ సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ తరుపున సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేసారు. మైక్రో, రైన్ ఇరిగేషన్స్‌ను విద్యార్థులు ప్రదర్శించడం అద్భుతంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి , స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.








ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా జాతీయ సైన్స్ డే..

**- ఆలోచింపచేసిన మార్గదర్శిని విద్యార్థుల ప్రయోగాలు**

**ఇల్లెందు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**



పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో జాతీయ సైన్స్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు స్వయంగా వివిధ ప్రయోగాలను తయారు చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సైన్స్ పరిజ్ఞానాన్ని సైన్స్ డే ద్వారా ప్రయోగాల రూపంలో బయటికి వచ్చాయని పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ అన్నారు. భవిష్యత్తు మొత్తం సైన్స్ పైనే ఆధారపడి ఉందని తరగతి గదుల్లో విద్యార్థులు నేర్చుకున్న పాఠ్యాంశాలను ప్రయోగాత్మకంగా బయట పెట్టడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు రూపొందించిన 100కు పైగా ప్రయోగాలు ఎంతగానో ఆలోచింప చేసే విధంగా ఉన్నాయని తెలిపారు. సైన్స్ డే ను పురస్కరించుకొని విద్యార్థులు సివి రామన్, ఐన్ స్టీన్, మేడం క్యూరీ, న్యూటన్ శాస్త్రవేత్తల రూపంలో వేసిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాస్మిన్, సాగరిక, పర్వీన్, రమాదేవి, రాధిక హరిత, రాము, అజిత్, శ్రీను, వీరన్న, ఓ.వెంకన్న, గోపి, రోజా, షాహిద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**టేకులపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**



శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మా పాఠశాల జి హెచ్ ఎస్ టేకులపల్లి లో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మోడల్ లు ప్రదర్శించడం జరిగింది.. విద్యార్డులకు క్విజ్ పోటీలు, వ్యాస రచన పోటీలు, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించాము. వీటిలో ఉత్తమ వాటిని ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరిగింది...కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్, సైన్స్ టీచర్స్ రంగారావు,పద్మావతి, పుష్పావతి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుమ్మడి నరసయ్యను విమర్శించే స్థాయి చోటామోటా నాయకులకు లేదు

**ఇల్లెందు అర్బన్ ప్రభాతవార్త:**




మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ను విమర్శించే నైతిక అర్హత జెండాలు మార్చి తమ ప్రయోజనాల కోసం రాజకీయ కూలీలుగా మారి అవకాశవాదంగా వ్యవహరించే కొంతమంది కాంగ్రెస్ చోటా బాబులకు లేదని సీపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు మండల కార్యదర్శి పూనెం కుమార్,మండల నాయకులు సూర్ణపాక రామ్మూర్తి,ఇస్లావత్ కోటేష్,ఆవుల కిరణ్,బండారి సత్యం,వజ్జ వీరభద్రం అన్నారు. శుక్రవారం ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందించిన ఆదర్శ నాయకుడు,ఎర్రజెండా ముద్దుబిడ్డ, ఆదివాసి ఆణిముత్యం మచ్చలేని మట్టి మనిషి,దేశం గర్వించదగిన ఆదర్శ విలువలను పాటించిన గుమ్మడి నర్సయ్య ని అపాయింట్మెంట్ ఇవ్వకుండా అపవాదం మూటకట్టుకున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనపై వచ్చిన విమర్శలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ప్రజాపాలనంటూ ప్రజలు ఎప్పుడైనా మా ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలవచ్చు అని ఇనప కంచలు తొలగించిన రేవంత్ రెడ్డి గుమ్మడి నరసయ్య లాంటి వ్యక్తి ఎన్నిసార్లు ప్రగతి భవన్ చుట్టూ,సీఎం నివాసం చుట్టూ తిరిగినా పట్టించుకోలేదనే వాస్తవం వెలుగులోకి వచ్చిన సందర్భంలో వచ్చిన విమర్శలను జీర్ణించుకోలేని కొంతమంది కాంగ్రెస్ పార్టీ చోటా మోటా నాయకులు వాస్తవాలను గుర్తించకుండా కవ్వింపు చర్యలకు తెర లేపుతున్నారు అన్నారు. దేనినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగానే ఉన్నామని ఓపికను ప్రదర్శిస్తున్నాం అని పేర్కొన్నారు. రాజకీయ విలువలను పాటిస్తున్నాం. కానీ రాజకీయంగా దిగజారిన కొంతమంది నాయకులు స్థాయికి తగినట్లుగా వ్యవహరించాలన్నారు. గుమ్మడి నరసయ్య ను లాంటి వ్యక్తిని తమ ఇష్టానుసారంగా అర్థం లేని మాటలతో విమర్శిస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## పోస్ట్ ఆఫీస్ లో ఉన్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోగలరు

**టేకులపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన మెడ రమేష్ అనారోగ్య కారణంగా మరణించినాడు. అతను బేతంపూడి గ్రామ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు సంవత్సరానికి 436/ పిఎంజెజెబివై (ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా) కట్టినాడు. మరణంతరం నామిని అయినా భార్య మెడ విజయ కు ఇన్స్పెక్టర్ అఫ్ పోస్ట్స్ ఇల్లందు చిన యాకయ్య 200000/రెండు లక్షలు ల ప్రమాద భీమా మొత్తాన్ని అందజేసినారు.. తపాలా శాఖ లో చాలా తక్కువ ప్రీమియం తో ఎక్కువ మొత్తం లో భీమా ఇన్సూరెన్సు, పొదుపు పథకాల గురించి ప్రజలకువివరించారు. పోస్ట్ ఆఫీస్ లో అందుబాటులో ఉన్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బేతంపూడి బీపీఎం జి .శ్రీను, ఏబిపిఎం శరణ్య, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



ఇల్లందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన వారికి వాసవి క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు బోనగిరి రవికిరణ్, కటకం సత్యేంద్ర కుమార్, నాగరాజు, వాసవి క్లబ్ ఆఫీసర్స్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం టైలర్స్ డే ను పురస్కరించుకొని ఇల్లందులోని ఫేమస్ టైలర్లను మహిళలలు నలుగురు, పురుషులను నలుగురికి స్థానిక మెయిన్ రోడ్డులో గల కటకం సెలక్షన్స్ నందు వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, జోన్ చైర్మన్ పుల్లూరు సతీష్, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరు నాగేశ్వరరావు, వాసవి క్లబ్ ఆఫీసర్స్ వ్యామసాని జనార్ధన్, జొన్నల ఉపేందర్, తాటిపల్లి సుబ్బారావు, కటకం పెద్ద సత్యనారాయణ, గౌరిశెట్టి కృష్ణ, జంగాల హరీష్, మామిడాల భాస్కర్, కటకం సుమన్, మహిళలు అర్వపల్లి విజయలక్ష్మి, పొద్దుటూరు మణి, కటకం అలేఖ్య, బోనగిరి కల్పన, పాబోలు స్వాతి, గౌరిశెట్టి లావణ్య, చారు గుండ్ల రాధిక, కటకం ప్రణవి, నాళ్ళ నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం

**టేకులపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పాఠశాల గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని (సైన్స్ దినత్సవం)ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పాఠశాల వేదికగా నిలిచింది. ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు రకరకాల సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలను తయారు చేసి వాటి గురించి తోటి సహచర విద్యార్థులకు వివరించడం జరిగింది. అందులో ముఖ్యంగా చంద్రయాన్, వాల్కనో వాటర్ ప్యూరిఫికేషన్, విండ్ మిల్ , ఎల్ఈడి టెలివిజన్ విద్యార్థులను బాగా ఆకర్షితులను చేశాయి వీటిలో మరికొన్ని మైక్రోస్కోప్, సెన్స్ ఆర్గాన్స్ ,సోలార్ సిస్టం, ఎర్త్ వేక్ ప్రయోగాలు తయారుచేసి తోటి సహచర విద్యార్థులకు పరిచయం చేయడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ బోడాపునియా నాయక్ మాట్లాడుతూ.. ప్రయోగాలు తయారుచేసిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ భావితరాలకు ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి ఉపాధ్యాయులు గంగా ,స్వాతి, సంజు, భవాని, లలిత, సరస్వతి మరియుసుశీల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎమ్మెల్యే

**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న జారె సిఎం స్వగృహంలో రేవంత్‌రెడ్డిని కలుసుకొని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధాన సమస్యలను వివరించి నిధులు మంజూరి చేయాల్సిందిగా వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాణశిల్పి, భారత దేశ మొదటి రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ వర్థంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళుల అర్పించారు.



## కేంద్ర బడ్జెట్‌లో కార్మికులకు అన్యాయం

**దమ్మపేట, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిధుల కేటాయింపు విషయంలో పేదలకు, కార్మికులకు, రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని జిల్లా రైతు సంఘం కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్‌లో మూడు ప్రజాసంఘాల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదలకు, కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు, సంఘటిత కార్మికులకు, పారిశ్రామిక కార్మికులకు నిధుల కేటాయింపులో చాలా అన్యాయం చేశారని అన్నారు. కేవలం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా రూపొందించారని ఆరోపించారు. వెంటనే బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కెరపాటి పుల్లయ్య, యండ్రాతి అప్పారావు, దొడ్డ లక్ష్మినారాయణ, సోయం సూరమ్మ, మోరంపూడి శ్రీనివాసరావు, కొప్పుల శ్రీను, ఈశ్వరమ్మ, కుమారి, రాధ, రజని తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థులకు అల్పాహారం

**దమ్మపేట, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. కాగా శుక్రవారం మాజీ సర్పంచ్ మడకం సుశీల రాజేష్ సేవా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మడకం రాజేష్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువులో మంచిగా రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈక్రమంలో కష్టపడుతున్న తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె ఆదినారాయణ తనయుడు శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, అలమూరు కామేశ్వరరావు, ఐటికె శాంతి, తంగెళ్ళ విశ్వనాథ్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## చిలకలగండి అమ్మవారి మార్చి 5న వేలం పాట

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులు వెంచేసి ఉన్న శ్రీ చిలకలగండి అమ్మవారి ఆలయంలో జరుగు జాతర మహోత్సవాల్లో దుకాణాల ఏర్పాటుకై మార్చి 5న ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఇఒ ఓ ప్రకటనలో తెలిపారు. చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతాయని ఈ నేపథ్యంలో జాతరలో ఏడు రోజుల పాటు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, లడ్డూ పులిహోర అమ్ముకొనుటకు, ఐస్‌క్రీమ్ కూల్‌డ్రింక్స్ అమ్ముకొనుటకు గాను దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు అధికారుల సమక్షంలో వేలంపాట జరుగుతుందని తెలిపారు. ది.26.03.2025 నుండి 01.04.2025 వరకూ ఏడు రోజుల పాటు దుకాణాలు నిర్వహించుకునేందుకు మార్చి 5 బుధవారం మధ్యాహ్నం 12.30కి ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగా ధరావత్ సొమ్ము చెల్లించి వేలంపాట నిబంధనల మేరకు వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల డిగ్రీలో ఎటువంటి పద్ధతులు పాటిస్తే ఉన్నత స్థాయికి వెళ్తారో వివరించారు. అదే విధంగా విజ్ఞానాన్ని పెంపొందించుకునే విధి విధానాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలిపారు. అనంతరం విద్యార్థులు నృత్యప్రదర్శనలు, వివిధ కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




## పేటలో టైలర్స్‌డే వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

మండల కేంద్రం అశ్వారావుపేటలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలను ఆదర్శ టైలరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ వద్ద జరిగిన కార్యక్రమంలో కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి దర్జీలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాట్లాడుతూ మాట్లాడుతూ టైలర్స్‌ను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కూన శ్రీనివాస్, పచ్చ సత్యనారాయణ, పాతుని అప్పారావు, ఈదర సర్వేశ్వరరావు, వేముల భగవన్‌నారాయణ, మౌలాలి, ఆరేపల్లి సాంబశివరావు, చింతయ్య, తాడేపల్లి సిద్ధు, కొనకళ్ళ శ్రీనివాస్, అధికార్ల నాగరాజు, నోముల సత్యప్రసాద్, ఎస్‌కె మూబాబీ, గుర్రాల స్వప్న, దేగల సుజాత తదితరులు పాల్గొన్నారు.







## మంత్రి తుమ్మల కృషితో... మారుతున్న కొండరెడ్ల జీవనశైలి

**దమ్మపేట, ఏజెన్సీ, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పూసుకుంట గ్రామంలోని కొండ రెడ్ల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. కొండ రెడ్ల అభివృద్ధి కోసం గత జనవరి నెలలో వ్యవసాయ సాగుకు 14 బోర్లు వేయించారు. రహదారి నిర్మాణాలకు మూడు వంతెనల నిర్మాణాలకు 4.18 లక్షలు పనులను జనవరిలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ సాగుకు వేసిన మోటార్లతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. భూమి ఉండి వ్యవసాయం చేసే అవకాశం లేక కూలి పనులు చేసుకుని జీవనం సాగించామని, తమకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వేసిన వ్యవసాయ బోర్లతో వ్యవసాయం సాగిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. 15 ఎకరాల భూమిలో పామాయిల్ మొక్కలను సాగు చేస్తున్నారు. దీనితోపాటు అంతర పంట మునగ సాగును నిర్వహిస్తున్నారు. మరి కొంతమంది రైతులు ప్రస్తుతం మొక్కలు నాటి డ్రిప్పు ఏర్పాటు చేస్తున్నారు. జీడి మామిడి గింజల సీజన్ ముగిసాగా జీడిమొక్కలను తొలగించి పామాయిల్ సాగు చేస్తామని తెలిపారు. తద్వారా తమ ఆర్థిక స్థితిగతుల మెరుగుపడతాయని ప్రభుత్వం ఆశిస్తున్న విధంగా తమ అభివృద్ధి సాగుతుందని గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ గ్రామానికి విచ్చేసిన రోజు ఇచ్చిన మాట ప్రకారం తమ పూసుకుంట గ్రామ అభివృద్ధికి ఆయన జిల్లా కలెక్టర్ ,ఐటిడిఏ పిఒ, తో పాటు జిల్లా అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించారన్నారు. కొండరెడ్ల జీవన విధానం,స్థితిగతులను అధ్యయనం చేసి తమ గ్రామ ప్రజల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.పూసుకుంట గ్రామం నుండి రోడ్డు ఏర్పాటు చేస్తున్నారని తమ గ్రామ అభివృద్ధి కోసం అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి జిల్లా అధికారులు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ఇదంతా మంత్రి తుమ్మల వల్లే సాధ్యమైందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కొండరెడ్ల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా అధికారులకు గ్రామస్తులు అభినందన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులతోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర వసంతం, కాసాగాని ప్రసాద్, కెవి.సత్యనారాయణ, ఎల్లిన మురళి, కొయ్యల అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలి

**దమ్మపేట,ఏజెన్సీ,ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దర్జీలను అన్ని విధాలుగా ఆదుకోవాలని సంఘ అధ్యక్షుడు మేడిది గౌరయ్య ,మేర సంఘ అధ్యక్షుడు గట్ల సర్వేశ్వరరావు అన్నారు. ఫిబ్రవరి 28 టైలర్స్ డే వేడుకలను పురస్కరించుకొని మేర సంఘ అధ్యక్షుడు గట్ల సర్వేశ్వరరావు షాపు వద్ద టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ సంఘ అధ్యక్షుడు గౌరయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి విచ్చేసిన దర్జీలకు మిఠాయిని పంపిణీ చేశారు. అనంతరం మేర సంఘ అధ్యక్షుడు దర్జీల సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో 35 కుటుంబాలు పైన దర్జీ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నాయని, నేటి డిజిటల్ ప్రపంచంలో రెడీమేడ్ దుస్తులు కార్పొరేట్ సంస్థలు పలు రకాల బ్రాండ్లతో రెడీమేడ్ దుస్తులు మార్కెట్లోకి విడుదల చేయడంతో దర్జీలకు ఉపాధి అవకాశాలు తగ్గి కుటుంబాల పోషణ భారంగా మారిందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంతో పోటీపడి జీవనం సాగించాలంటే దానికి కావలసిన ఆర్థిక పరిస్థితులు లేనందున ప్రభుత్వం దర్జీలకు జాక్ మిషన్లు ఫ్రీగా పంపిణీ చేసి, బ్యాంకులలో సబ్సిడీతో కూడిన రుణాలను అందించాలని, ప్రతి కుటుంబానికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలని తద్వారా కుటుంబ ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని దర్జీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులవృత్తితో జీవ సాగిస్తున్న మేర ( దర్జీ )కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మల వెంకటేశ్వరరావు,రావెళ్లి అజయ్ కుమార్, మేడిది వెంకటరత్నం, శ్రీను, రాంబాబు, గట్ల నాగరాజు, సతీష్, తాతారావులు, నరసింహారావు, రాఘవులు ,వెంకన్న, వెంకట కుమార్, రామకృష్ణ, భాస్కర్, గట్ల వెంకన్న తదితర దర్జీ లు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీకి పర్స ట్రస్ట్ చైర్మన్ మైక్ సెట్ వితరణ

కారేపల్లి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తే ఉన్నత స్థానం పొందవచ్చుని పర్స ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 20 వేల రూపాయల విలువగల మైక్ సెట్ ను ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అధ్యాపక బృందం దాత పట్టాభి రామారావు కు మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ట్రస్ట్ చైర్మన్ ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు . ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి తమతమ లక్ష్యాలను సాధించడమే కాకుండా కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.సమయాన్ని వృధా చేయకుండా పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత



సాధించాలనిఅన్నారు.తల్లిదండ్రుల ఆశయాలతో పాటు కళాశాలలోని అధ్యాపకులకు మంచి గౌరవాన్ని పెంపొందించే విధంగా విద్యార్థుల నడవడిక ఉండాలని అన్నారు.ప్రిన్సిపల్ విజయ కుమారి నేతృత్వంలో అధ్యాపక బృందం సహకారంతో విద్యార్థులో క్రమశిక్షణ మెరుగుపడిందని,విద్యా బోధనలో సైతం సమిష్టి నిర్ణయాలతో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కళాశాల బృందం కృషి అభినందనీయమని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి మాట్లాడుతూ కళాశాలకు రూ.20వేల మైక్ సెట్ ను డొనేట్ చేశారని,గతంలో సైతం పోటీ పరీక్షలకు విద్యార్థులకు పుస్తకాలను అందజేశారని అన్నారు.ఇదేవిధంగా పట్టాభి గారి సహాయ సహకారాలు అందిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తామని అన్నారు. ఇంటర్ పరీక్షలు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షించారు. జూనియర్ కళాశాలకు ప్రభుత్వం మెరుగైన సదుపాయాలు సమకూరుస్తుందని గ్రామీణ ప్రాంత విద్యార్థులు కళాశాలలో ఇంటర్ నందు జాయిన్ కావాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఇవ్వడంతోపాటు ఎంసెట్ ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కళాశాలలో చదివిన విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచారన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శేషు ప్రసాద్ అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బ్రిలియంట్ పాఠశాలలో సైన్స్ డే

కారేపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సైన్స్ డే సందర్భంగా మండల కేంద్రమైన కారేపల్లి లో గల బ్రిలియంట్ పాఠశాల యందు శుక్రవారం చిన్నారి విద్యార్థులచే ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులు ప్రదర్శించిన రాకెట్ లాంచ్ ఆధునిక వ్యవసాయ పద్ధతులు సోలార్ సిస్టం సంపూర్ణ ఆరోగ్యానికి ఆకుకూరల అంశాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నాలుగవ తరగతి విద్యార్థులు రామ్ చరణ్ భాను దేవ్ తయారుచేసిన ఇస్రో రాకెట్ లాంచర్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. భవిష్యత్తులో భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చే పరిణామాలను విద్యార్థులు. తెలిపారు నాలుగవ తరగతికి చెందిన మరో విద్యార్థి లీనస్ రూపొందించిన ఆధునిక వ్యవసాయ రంగంలో వచ్చి మార్పులను సూచించే చిత్రాలు వరి నాటు వివిధ పద్ధతుల్లో భాగంగా డ్రం పద్ధతి సాంప్రదాయ కూలీల నాట్లు ఇతర అంశాలను తెలిపే ప్రదర్శన వివరించారు.





మొదటి తరగతి విద్యార్థి శాన్విక సంపూర్ణ ఆరోగ్యం వివరించే ఆకుకూరలు అంశం విశేషంగా ఆకట్టుకుంది. రెండవ తరగతి విద్యార్థి మేదస్వి రహదారి ప్రమాదాలు నివారించే క్రమంలో వాహనదారులు పాటించాల్సిన ట్రాఫిక్ రూల్స్ ప్రదర్శన ఆలోచింపచేసేదిగా ఉంది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల మేధో సంపత్తిని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేటి బాలలే బావి భారత పౌరులని వారి పురోగతి కోసం అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల ప్రతిభాపాటవాలను తెలుసుకునే క్రమంలో ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థుల మనోభావాల కనుగుణంగా బోధించడం జరుగుతుందని ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయ సిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజి మన్ సైనా ఇందిరా ఉమారాణి జ్యోతి సరోజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ..ఘనంగా ప్రారంభమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్టా పూజలు.

కారేపల్లి ఫిబ్రవరి28 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లిలో ప్రజల సహకారంతో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణం గత కొంతకాలం నుండి చేపట్టి పూర్తి చేసి స్వామివార్ల విగ్రహాలను ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శుక్రవారం నుండి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ పురోహితులు దోనోజు పరిపూర్ణాచార్యులు





ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో మంగళ వాయి ద్యాతో ఉపనిషత్ పారాయణములు గ్రామ దేవత అనుజ్ఞ గ్రామ తోరణములు,మహాగణపతి పూజ, పుణ్యాహావచన రక్షాబంధన పంచగవ్య ప్రాసన, చతుర్వాదార పూజ యాగశాల ప్రవేశం,అఖండ స్థాపన, అర్చన,పంచాహ్యాహుతులు గణపతి హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలలో తుమ్మోజు రామమూర్తి ధనలక్ష్మి,వేములూరి కోటాచారిసుజాత,పోలోజు నరసయ్య చారి కమలమ్మ, అబ్బనపురి వెంకటేశ్వర్లు విజయ,తాటికొండ వెంకటాచారిసత్యవతి దంపతులు పీటలపై కూర్చొని హోమాలతో పాటు పలు పూజ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరుకానున్న పలువురు ప్రముఖులు కాలజ్ఞాన ప్రదాత శ్రీ పోతులూరి గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్టలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలకు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్,మాజీ శాసనసభ స్పీకర్,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటాచారి,రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేములవాడ మదన్మోహన్,చొల్లేటి కృష్ణమాచారి తో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు విశ్వబ్రాహ్మణ



సంఘం నేతలు పాల్గొంటారని దేవాలయ కమిటీ నిర్వాహకులు తుమ్మోజు రామమూర్తి,వేములూరి కోటా చారి తెలిపారు.మార్చి 2న సింగరేణి గ్రామంలో వైభవంగా నిర్వహించే శ్రీ పోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్టలకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించి తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా వారు కోరారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## కేజీబీవీలో లో ఘనంగా సైన్స్ డే





కారేపల్లి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోకస్తూర్బా గాంధీ విద్యాలయంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థినులకు పలు రకాల పోటీలు నిర్వహించి,కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కే.కవిత,జి.విజయ మమత,ఎం.విజయ లక్ష్మి,సిహెచ్ ఝాన్సీ,ఎండి షాహిన్ సుల్తానా,జి.అన్నపూర్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా సైన్స్‌డే




వైరా,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైన్స్‌డేను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ సైన్స్‌డేను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి28న జరుపుకుంటారని, భౌతిక శాస్త్ర పరిశోధనలను మలుపుతిప్పిన దృగ్విషయం రామన్ ఎఫెక్ట్‌ను భారతీయ శాస్త్రవేతనత సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి28న కనుగొన్నారని అందువలన ఆ తేదీని జ్ఞాపకార్ధంగా జాతీయ సైన్స్‌డేగా జరుపుకుంటారని, భారతదేశంలో పుట్టి భారతదేశంలో ప్రయోగాలు చేసి నోబెల్ బహుమతి అందుకున్న ఏకైక శాస్త్రవేత్త సి.వి.రామన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డిన సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, వేడు, నరేందర్, నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్తా ను పరామర్శించిన శివానంద

వైరా,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావును పలువురు రాజకీయ నాయకులు జర్నలిస్టులు పరామర్శించారు. ఇటీవల వెంకటేశ్వరరావు తండ్రి గుత్తా అనంతరామయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.శుక్రవారం జన్నారంలో స్వగృహంలో గుత్తా అనంతరామయ్య చిత్రపటానికి టియుడబ్ల్యూజె జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద నాయకులు జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ పాత్రికేయులు కొండపల్లి శ్రీనివాసరావు, వై.బుచ్చిరామారావు, నాయకులు గారపాటి అశోక్, కట్టా నాగేశ్వరరావు, గుత్తా నాగేశ్వరరావు, జాలాది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల సన్నిహితుడు గాదే సత్యం మృతి

**- సంతాపం తెలిపిన మంత్రి తుమ్మల సొసైటీ పాలకవర్గం**

<u>సత్తుపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :</u>



సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకులు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడు మాజీ సొసైటీ అధ్యక్షుడు , మాజీ జెడ్పిటిసి అధ్యక్షులు, గాదే సత్యం అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాదు హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య కుమారుడు కుమార్తె సంతానం ఉన్నారు. రాజకీయాల్లో గాదే సత్యం సురుకైన పాత్ర పోషించి నియోజకవర్గంలో మంచి రాజకీయ వ్యక్తిగా అన్ని రాజకీయ పార్టీ నాయకులు నుండి అభిమానాన్ని సూర కోన్నారు. గాదే సత్యం 1983 నుంచి 90 వరకు సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. అలాగే సత్తుపల్లి జడ్పిటిసి గా రాజకీయంగా పలు పదవులు నిర్వహించారు. సత్యం మృతికి మంత్రి తుమ్మల సంతాపం : సత్తుపల్లి పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు మాజీ జెడ్పిటిసి గాదే సత్యం మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే సత్తుపల్లి వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య సొసైటీ పాలకవర్గం సత్యం మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సత్యం మృతి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పలువురు సంతాపం వ్యక్తం చేసి ఆయన లేని లోటు తీరనిది అని పలువురు వ్యక్తం చేశారు.

# హార్వెస్ట్‌లో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

<u>ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 28, ప్రభాత వార్త:</u>

నగరంలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఢిల్లీ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంనుండి 14 సెంట్రల్ స్కూల్స్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సి.బి.ఎస్.ఇ బోర్డ్ వారు నియమించిన నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్స్ చే రెండు రోజుల శిక్షణా తరగతులను తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి తెలిపారురెండు రోజులపాటు జరిగే టి.ఓ.టి (ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్) శిక్షణా తరగతులను హార్వెస్ట్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణా తరగతులకు



సి.బి.ఎస్.ఇ. రిసోర్స్ పర్సన్స్ ఎంపిక కాబడిన జితేందర్ భట్టి, డిప్యూటి డైరెక్టర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ అండ్ మేనేజ్మెంట్ (ఐ.ఎస్.టి.ఎమ్), బి.ఆర్.ప్రసన్న కుమార్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఇన్ గవర్నమెంట్ (ఐ.ఎమ్.జి.) త్రివేండ్రం, సునీర్ నాగి, ప్రిన్సిపల్, పల్లవి మోడల్ స్కూల్, హైదరాబాద్ వారిచే రెండు రోజులపాటు శిక్షణను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సమర్థులైన ఉపాధ్యాయులు ప్రత్యేకించి సబ్జెక్ట్ టీచర్లు ఈ శిక్షణలో పాల్గొనడం జరుగుతుందని, కోర్ ట్రామింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఉపాధ్యాయులు , ప్రధాన ఉపాధ్యాయుల కోసం శిక్షణ ఎంతో అవసరం అని తెలిపారు. ఈ శిక్షణకు తెలంగాణ రాష్ట్రం నుండి 14 పాఠశాలలు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ రెండు రోజుల శిక్షణ (టి.ఓ.టి) అనంతరం వీరికి సెంట్రల్ బోర్డ్ వారిచే సర్టిఫికెట్ను ఇవ్వడం జరుగుతుందన్నారు.



# దర్జీల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషిచేయాలి

<u>పెనుబల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త</u>




దర్జీల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషిచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన పెనుబల్లిలో టైలర్స్ డే కార్యక్రమం తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టైలర్స్ మండల అధ్యక్షుడు ఎస్కె.భాషా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యుడు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తులతో గిరాకీ తగ్గిందని అన్నారు. టైలరింగ్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి కృషిచేయడం లేదని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి, బాజీ, నాగేశ్వరరావు, స్వర్గం సత్యనారాయణ, ఎస్కె. అబ్దుల్, బుర్రి వెంకటేశ్వరరావు, జాని, గౌస్, అబ్దుల్ గఫూర్, బాలకృష్ణ, సుబ్బారావు, తడికమళ్ళ చిరంజీవి, ఖండే సత్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాల సుబ్రహ్మణేశ్వర విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న దయానంద్

<u>కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :</u>



కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ బాల సుబ్రహ్మణేశ్వర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ సేవా సమితి చే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు

<u>సత్తుపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :</u>

త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయటానికి గాను యువసేవ సమితి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను ఉచితంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా శుక్రవారం అందజేయడం జరిగింది. అనంతరం యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ దాతల సహకారంతో 2000 మంది విద్యార్థులకు యువసేవ సమితి ఆధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్లు అందించడం సంతోషించదగ్గ విషయం అని యువసేవ సమితి బాధ్యులను అభినందించారు. యువసేవ సమితి ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరుగుతుందని... అతి చిన్న వయసులో ఈ కార్యక్రమాలు చేయడానికి పూను కోవటం.. ఆర్థిక బలము లేనప్పటికిని సేవ చేయాలని మనోధైర్యంతో ముందుకు సాగుతున్న ఈ యువ సేవ సమితికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నా నని భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేయాలని వారిని డాక్టర్ దయానంద్ కోరారు. జరగబోయే ఎగ్జామ్స్ మంచి మార్కులు తెచ్చుకొని మీకును తల్లిదండ్రులకు ఉన్నత స్థాయి తేవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య ,ఖమ్మం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయుకులు మానుకోట ప్రసాద్,యువ సేవ సమితి ఇంచార్జ్ తన్నీరు మురళి,యువ సేవా సమితి సభ్యులు అభిలాష్,సిమ్యూల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# సాయిస్ఫూర్తి కళాశాలలో క్రీడా దినోత్సవం పోటీలు

**- పోటీలను ప్రారంభించిన ప్రిన్సిపాల్**

<u>సత్తుపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :</u>




సత్తుపల్లి మండలం బి గంగారం గ్రామంలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులపాటు జరిగే క్రీడా దినోత్సవం పోటీలు కళాశాల క్రీడా ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:పూటుకూరి.శేషారత్నకుమారి శుక్రవారం ప్రారంభించడం జరిగింది. కళాశాల క్రీడా దినోత్సవాని పురస్కరించుకొని ఈ క్రీడలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్:పూటుకూరి. శేషారత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ దేశిరెడ్డి.రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు బి.టెక్, యంబి ఏ మరియు డిప్లొమా విద్యార్థినీ,విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడలు వాలీబాల్, క్రికెట్, ఖోఖో, బ్యాడ్మింటన్, కబడ్డీ మొదలగు అనేక క్రీడలు బాలురకు మరియు బాలికలకు విడివిడిగా నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు . ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల శరీరం ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉంటుందని క్రీడలు ఆడటం ద్వారా విద్యార్థినీ,విద్యార్థులు నైపుణ్యాలను నేర్చుకుంటారని క్రీడలు మన దృష్టిని మరియు ఏకాగ్రతను పెంచుతుందని, మన భారతదేశం అంతటా క్రీడలు ఆడతారని తమ కళాశాల విద్యార్థినీ,విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను వెలికితీయాలని ఒక సదుద్దేశంతో ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ కళాశాల క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ శ్రీ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రీడా నైపుణ్యంతో పాటు మానసిక విలాసం, శారీరక దృఢత్వం పొందుతారని చెప్పారు. స్పోర్ట్స్ కోఆర్డినేటర్లు, అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, పాలిటెక్నిక్ కళాశాల హెచ్ ఓ ఎస్లు, డిపార్ట్ మెంట్ ఫ్యాకల్టీ మెంబర్స్, సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

<u>కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :</u>

మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీలో కాశ్మీర మహా పుణ్యక్షేత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటి అధ్యక్షులు మాడిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో, ఆలయ కమిటి మేనేజర్ ఎస్‌విడి ప్రసాద్ సమక్షంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ దేవాదాయ శాఖ అధికారి మేకల వీరస్వామి దంపతులు పాల్గొనటం విశేషం. ఆలయ కమిటి చైర్మన్ దంపతులు, సాయిని రామారావు దంపతులు, మోటమర్రి వేణు దంపతులు, మరో 13 మంది దంపతులు పాల్గొన్నారు. అనంతరం శివ పార్వతులను రథంపై ఆలయం చుట్టూ ప్రదర్శించి, విశ పార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. శివయ్యకు హిజ్రాలతో ప్రత్యేకంగా ఆకర్షణతో బోనాలను సమర్పించారు.



# టైలరింగ్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -ఘనంగా టైలర్స్‌డే వేడుకలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

కుట్టుమిషన్‌తో టైలరింగ్ వృత్తినే జీవనోపాధి చేసుకుని జీవిస్తున్న టైలర్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని నేలకొండపల్లి నవభారత్ టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వెగ్గళం విశ్వనాధం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను టైలరింగ్ వృత్తిదారులకు వర్తింప చేయాలని ఆయన చెప్పారు. ప్రపంచ టైలర్స్‌డేను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి




నందు నవభారత్ టైలరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ కనిపెట్టిన విలియమ్స్‌హోవ్ చిత్రపటంకు ఆసంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టైలర్‌లు గ్రామంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

అర్హులైన నిరుపేద టైలర్‌లకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, బ్యాంక్ రుణాలను సబ్సిడీ పై ప్రభుత్వం ఇప్పించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నవభారత్ టైలర్ ంగ్ అసోసియేషన్ నాయకులు మహేశ్వర అప్పారావు, తుమ్మ వెంకటరావు, షేక్.యాకూబ పాషా, షేక్.దాదామియా, సుబ్బారావు, సత్యం, జనార్ధన్, మురళి, గోవర్ధన వెంకటరత్నం, వెంకటి, విశ్వేషు, సోం ద్, రవి, మల్సూర్, ఉమర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ టైలర్స్ డే వేడుకలు

*కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*



పండితాపురం గ్రామంలో జాతీయ టైలర్స్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా టైలర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ పాల్గొని జెండాను ఆవిష్కరించి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ప్రసంగిస్తూ వస్త్రానికి చక్కని ఆకారాన్నిచ్చి ప్రతిఒక్కరి అందాన్ని పెంచడమే కాకుండా ఆత్మగౌరవాన్ని కాపాడేవాడే టైలర్ అన్నారు.ఈ వేడుకలలో ఆదూరి ప్రసాద్, కొండ వెంకటేశ్వర్లు, గొడుగు రమేష్, చర్ల రాజు, ఎస్కె ఇబ్రహీం, మహిళా సంఘం నాయకురాలు బాదావత్ అనురాధ, అరవపల్లి కోటమ్మ, రాయల నాగమణి, శ్రీరామ్, విజయలక్ష్మి, వేములకొండ నాగమణి, ఆదూరి సత్యవతి, గుండ్ల నాగమణి, పబ్బతి శాంతి, బత్తుల కీర్తన పాల్గొన్నారు.

## బర్లగూడెంలో బావి స్టీరింగ్ మరమ్మత్తులకు అధికారులు సహకరించాలి..





*కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెంలో త్రాగునీటి బావి స్టీరింగ్ మరమ్మత్తులకు అధికారులు సహకరించాలని మాజీ ఎంపీపీ మాలోతు సరిరామ్ నాయక్, యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్‌కుమార్ కోరారు.గ్రామస్తులతో కలిసి మరమ్మత్తులకు గురైన బావిని శుక్రవారం పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ... వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చొరవ తీసుకొని సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరారు.తక్షణమే అధికారులు బావి స్టీరింగ్ మరమ్మత్తులను చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాంబాబు,మాజీ సర్పంచ్ మాలోత్ మున్నానాయక్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో ముమ్మరంగా ఉపాధి పనులు

*కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

మద్దులపల్లి,లాల్యతండాలో ఎన్ఆర్ఇజిఎస్ ఏపివో అద్దంకి శ్రీరాణి శుక్రవారం పర్యటించారు.పథకం కింద నిర్వహిస్తున్న పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కూలీల హాజరు,చేసిన పని,ప్రగతి వంటి అంశాలను పర్యవేక్షించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ 100రోజుల పని దినాలు పూర్తి చేసుకోని ఉపాధి హామీ కుటుంబాలు ఎవరైతే ఉన్నారో వారందరూ మార్చి 31లోపు పూర్తి చేసుకోవాలని కోరారు.పథకం అమలు, వేతనాల చెల్లింపు విధానంను వివరించి కూలీలను చైతన్య పరిచారు.ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పనులలో పాల్గొని ఉపాధి పొందాలని,ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 20రోజులు పని దినాలు పూర్తి చేసిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రభుత్వ నిబంధనల మేరకు వర్తిస్తుందన్నారు.జాబ్ కార్డు కలిగిన అందరూ ఉపాధి పనులలో భాగస్వాములు కావాలని కోరారు.

## విద్యా వికాస్ లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శ





*కూసుమంచి,ఫిబ్రవరి 28 ( ప్రభాత వార్త ) :*

శాస్త్ర,సాంకేతిక రంగాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలను విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆకళింపు చేసుకుంటూ ఉండాలని,అప్పుడే ఉన్నతంగా రాణించగలుగుతారని ప్రిన్సిపాల్ దార సోనియా అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని విద్యా వికాస్ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరిగి భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉందన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, మనో వికాసానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతా యని ఆమె వివరించారు.దీనిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు పలు రకాల ప్రాజెక్ట్ వర్క్స్‌ను సొంతంగా తయారు చేసి,ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు,అతిథులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు శిజా డాన్,వెంకటరమణ, ఉషశ్రీ,సరిత, ఉషారాణి, సునీత,సుకన్య,హసీనా,నాగలక్ష్మి,తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి అంత్యక్రియలు

*కూసుమంచి, ఫిబ్రవరి 28 ( ప్రభాతవార్త ) :*



కూసుమంచి మండలం భగత్ వీడు తండా గ్రామంలో శుక్రవారం మృతి చెందిన వానరానికి(కోతి)తండా వాసులు అంత్యక్రియలు నిర్వహించారు. నిత్యం ఉదయం, సాయంత్రం కోతులు గ్రామంలో సంచరిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో ఓ కోతి చనిపోయి పడి ఉంది. గమనించి స్థానికులు ఒకరు గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ లో ఫోటో పోస్ట్ చేయడంతో.. అందరూ అక్కడికి చేరుకున్నారు. వానరాన్ని ఆంజనేయుని ప్రతిరూపంగా భావించి డప్పు చప్పుల్లతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామ ప్రజలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు గట్టుసింగారంలో ఉచిత వైద్య శిబిరం

*కూసుమంచి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :*

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంలో జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో మార్చి 2 ఆదివారం ఉదయం 9 గంటలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు బాధ్యులు తెలిపారు. ఈ శిబిరంలో షుగర్ వ్యాధి, బోన్ డెన్సిటీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, షుగర్ వైద్య నిపుణులు పాల్గొంటారని, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## దివ్యాంగులు వ్యాపార రంగంలో ఆర్థికంగా ఎదగాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*



దివ్యాంగులు వ్యాపార రంగంలో ఆర్థికంగా ఎదగాలని ఎస్‌బిఐ ఆర్‌ఎస్ఇటిఐ డైరక్టర్ చంద్రశేఖర్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యాలయం నందు ఎనేబుల్ ఇండియా, టిడిజేఏసి సంస్థ ఆధ్వర్యంలో మూడవ బ్యాచ్‌గా శిక్షణ పొందిన దివ్యాంగులకు ఆయన సర్టిఫికెట్లను అందచేసారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ ఆర్‌ఎస్ఇటిఐ డైరక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన దివ్యాంగులు అందరికి రుణాలు పొందేందుకు దివ్యాంగుల అప్లికేషన్‌లను బ్యాంక్‌లకు సిఫారస్ చేయనున్నట్లు ఆయన చెప్పారు. టిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎనేబుల్ ఇండియా తెలంగాణ ఎస్ఆర్‌డిఎస్ డైరక్టర్ గడ్డం రాం బాబు, ఆర్‌టిసి ఫ్యాకల్టీ రషీద్‌పాషా, ఎస్ఆర్‌డిఎస్ జిఎస్‌సివో సాయికిరణ్, టిడిజేఏసి మండల బాధ్యులు కొరివి వీరన్న, బాకీ రామకృష్ణ, ఎస్‌కే.విక్టరీపాల్, ఎనేబుల్ కమిటి బాధ్యులు, పాల్గొన్నారు.

## అందరిని అలరించిన సైన్స్‌ఎగ్జిబిషన్

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*



కొత్తకొత్తూరు గ్రామం లోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాల నందు శుక్రవారం విద్యార్దులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అందరిని అలరించింది ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ జోసఫ్ మాట్లాడుతూ విద్యార్దులలోని సృజనాత్మకతను వెలుగులోకి తెచ్చేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్ది కృష్ణహర్ష తయారు చేసిన సైన్స్ పరికరం అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్దులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

విద్యార్దులు ఎటువంటి వత్తిడికి గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలకల పాఠశాల, కళాశాలలోని పదవ తరగతి, ఇంటర్మీడియేట్ విద్యార్దులకు స్దానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో



వైద్య శిభిరం నిర్వహించారు. డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్దులు మానసిక ఒత్తిడిని జయించడం ద్వారా మంచి మార్కులు సాధించవచ్చునని చెప్పారు. పరీక్షల సమయంలో విద్యార్దులు మానసికంగా దృడంగా ఉండాలని చెప్పారు. ఈ వైద్య శిభిరం లో చిన్నచిన్న రుగ్మతలు ఉన్న విద్యార్దులకు వైద్యులు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అనంతరం విద్యార్దులుకు ఆయన ఆరోగ్య విద్యను బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ దివ్య, హెచ్ఇవో బి.వీరన్న, పాల్గొన్నారు.

# గొల్లగూడెంలో కత్తి కార్తికేయుడు లీలలు...

**- ట్రక్కు ఇసుక 6 నుండి 7000 రూపాయల వరకు అమ్మకాలు...**

**- పట్టపగలే అక్రమ ఇసుక రవాణా...**

*పాల్వంచ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*

ఇసుక దందా రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతోంది... ఇసుకాసరులు అసలు ఎవరి ఊహలకు అందని విధంగా ఆలోచించి తమ స్థావరాలను ఏర్పాటు చేసుకొని దర్జాగా దందా కొనసాగిస్తున్నారు అనడానికి ఇదొక నిదర్శనమని చెప్పక తప్పడం లేదు. అందినకాడికి తోడుకోవడం ... ఆ తర్వాత ఆ ఇసుకను ఒక చోట కూప్పలుగా పేర్చుకొని అవసరాన్ని బట్టి ధరను పెంచి మరి విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారు. తమ జేబులు నింపుకుంటున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా తమ దందాను సాఫీగా కొనసాగిస్తున్నారు. వాగులు, చెరువుల నుంచి ఇసుకను తోడితే అధికారులు అడ్డుపడతారు కానీ ఇలా ఇసుకను కుప్పలుగా పోసుకొని అమ్ముకుంటే ఎవరు అడ్డు చెప్పరులే అని అనుకొని అధికారుల కనుసన్నల్లోనే ఇసుకను తోడుకొని స్థావరాలు ఏర్పాటు చేసుకొని ఇసుకను తాపీగా అమ్ముకుంటున్నారనే ఆరోపణలు





వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పాల్వంచ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్న నేపద్యంలో ఇసుక కొరతను తాత్కాలికంగా సృష్టిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు.

గుడి, బడి తేడా లేకుండా ఖాళీ ప్రదేశాలలో ఇసుక స్థావరాలను ఏర్పాటు చేసిన కత్తి కార్తికేయుడు లీలలు కనబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా నిర్వహించనున్న వాల్టా చట్టాన్ని ఇసుక మాఫియాలు తుంగలో తొక్కుతూ అదేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతుంది. పాల్వంచ పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలోను, చింతలచెరువు దిగువ భాగాన సుమారు 250 ట్రిప్పుల ఇసుక స్థావరాలను ఏర్పాటు చేశారు. ఒక ట్రిప్పు ఇసుక ఖరీదు సుమారు 6 నుండి 7వేల రూపాయల వరకు తోలుతున్నారు. వారు సొమ్ము చేసుకోవడంలో కొందరు అధికారులు వారికి సహకరిస్తున్నారని పట్టపగలే ఇసుక తోలకాలను ఆధారంగా తీసుకోవచ్చు. ఇకనైనా అక్రమ ఇసుక తోలడం పట్ల అధికారులు చర్యలు తీసుకోవాలని, తద్వారా మొర్రేడు వాగును ఆసరాగా చేసుకుని చుట్టుపక్కల రైతులు పంటలు సాగు చేసుకుంటారని ఆశిస్తున్నారు.

ఈ విషయమై పాల్వంచ తాసిల్దార్ వివేక్‌ను 'వార్తా' వివరణ కోరగా... నాగారంలోని చెక్ పోస్ట్ టీముతో సర్వే చేపించి అక్రమ ఇసుకను సీజ్ చేపిస్తామని. ఏ ఒక్క అధికారి అయినా మాఫియా తో ములాఖత్ అయినట్లయితే పూర్తి విచారణ చేపట్టి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేశారు.

## అన్నారుగూడెంలో ఘనంగా సాయిబాబా వార్షికోత్సవం

*తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ సాయిబాబా 17వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ప్రారంభించారు. వార్షికోత్సవం మూడవ రోజైన శుక్రవారం ముగింపు రోజు ఆలయ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు అధ్యక్షతన ఉదయం పూర్ణాహుతి హోమం, అభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీను, మారెళ్ళ మల్లిఖార్జున్, మధుసూధనరావు, దారా విష్ణుమోహన్‌రావు, మారెళ్ళ మమత, ఆపద రామారావు, కాపా సుధాకర్, రాయల రాము, తాళ్ళ జోసెఫ్, పసుమర్తి పుల్లారావు, తుమ్మలపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్‌ను మారెళ్ళ లక్ష్మణరావు శాలువాతో ఘనంగా సన్మానించారు.



# అడవి దారిలో అన్నీ ప్రశ్నలే

***ఇసుక దోపిడీకి సూత్రధారులెవరు***

***వేల టన్నులు తవ్వుతుంటే అటవీశాఖ ఎక్కడుంది***

***క్షేత్రస్థాయి సిబ్బంది నిద్రపోతున్నదా***

***గిరిజన సంక్షేమం మాటున ఊళ్లోనూ అమ్ముతున్నారా***

***అందర్నీ బుట్టలో పెట్టే ఆ లీడర్ పేరేంటి***

***చీకటి ఒప్పందపు శిబిరం రోడ్డుకి ఎటువైపు***


***కాంగ్రెస్‌లో నిప్పులు పోసిన పూసుగుంట కాంట్రాక్ట్***

*అశ్వారావుపేట/దమ్మపేట ఏజన్సీ-ప్రభాతవార్త*

ఎంకిపెళ్ళి సుబ్బి చావుకొచ్చిందనేది ఓ పాత సామెత. గిరిజన సంక్షేమం కోసం పూసుగుంట అడవుల్లో జరుగుతున్న రహదారి విస్తరణ కాంట్రాక్టు వ్యవహారం కూడా ఇలానే ఉంది. కాంగ్రెసేతర పైరవీకారులలొకరికి దీన్ని కట్టబెట్టారనే వార్త బయటికి రావడంతో నియోజకవర్గ అధికార కాంగ్రెస్ పార్టీ చూరుకి నిప్పంటుకుంది. ఈ జ్వాల పైకొప్పుకి ఎగబాకి మొత్తాన్నీ బూడిద చేయడానికి బహుశా సమయం ఉండకపోవచ్చు. గడచిన ఎన్నికల్లో మూడురంగుల జండాకి పూర్తివ్యతిరేకంగా పనిచేసిన సదరు సీనియర్ కి పెద్దపీటవేసి కూర్చోబెట్టినట్టు దాదాపు తేలిపోవడంతో.,ఏ అధికార కేంద్రం ఈ పనిచేసిందనేది ఇప్పుడు క్యాడర్‌కి అంతుపట్టడంలేదు. తలలు పీక్కున్నా చివరికి నియోజకవర్గ స్థాయి ప్రముఖుడే ఈ సాహసం చేసి నెత్తినెక్కించుకున్నారేమో అనే అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. సగటు కార్యకర్తకు ఈ పర్యవసానం ఎట్టిపరిస్థితుల్లోనూ రుచించదు. అందుకు కారణాలను రాజకీయాల్లో ప్రత్యేకంగా చెప్పాలా ఏం ? ఎన్నికల



సమయంలో క్యాడరంతా కాంగ్రెస్ విజయం కోసం నానా అగచాట్లు పడుతుంటే.,ఆ "సీనియర్" మాత్రం ఇందుకు వ్యతిరేకంగా పనిచేసి అవస్థలపాలు చేశారు. మరి ఈరోజున అధికారం చేతికొచ్చాక అదే ఆనాడు తమకు కష్టంకలిగించిన సీనియర్‌ని తెచ్చి అందలమెక్కిస్తే, ఇంతకన్నా దౌర్భాగ్యం మాకు ఇంకేముంటుందంటూ దమ్మపేట మండలంలోని ఓబలమైన వర్గపు కార్యకర్తలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. ఇక్కడ మరో విషయాన్ని ప్రస్తావించి తీరాలి. అశ్వారావుపేట-దమ్మపేట మండలాల అటవీసరిహద్దుల్లో సీతారామాలిఫ్ట్ పనులు నడుస్తున్నాయి కదా. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈరెండు మండలాల సరిహద్దు కార్యకర్తలు కొందరు, ఆ పనులకు ఇసుకని సరఫరా చేసి ఏదోఓ ఉపాధి పొందాలని ఆశిస్తే.,ఇదే "రిజర్వ్‌ఫారెస్ట్" ఆ ఆశను అడ్డుకున్నది. దీంతో ప్రయత్నాన్ని మానుకోవాల్సి వచ్చింది. తిరుమలకుంట, రెడ్డిగూడెం, తోగ్గుడెం, అలానే దమ్మపేట మండలంలోని అనేక గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ఇలా భంగపడి అన్నీసర్దుకుని కూర్చున్నారు. ఎన్నికలప్పుడు అదోజూదం మాదిరి జండాలు మోసి నాయకుణ్ణి అందలం ఎక్కించడం తప్ప.,ఆ తర్వాత సగటు కార్యకర్తకు ఒక్క రూపాయి దక్కదు. పైగా ప్రతీ కార్యక్రమానికీ జేబులో డబ్బులు పెట్టుకుని తిరగాలి. కనీసం ఇలాంటి చిన్నచిన్న పనులైనా చేసి, ఇసుక సరఫరా చేసి కాస్త జీవనోపాధి పొందాలనుకున్నా సాగనీయని ఈ శాఖవారు.,ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారికి మాత్రం లక్షలాది విలువైన ఆర్ఎఫ్ ఇసుక సమీకరణకు ప్రత్యక్ష సకారమందిస్తూ తద్వారా లక్షల విలువైన వ్యాపారానికి వెసులుబాటు కల్పిస్తున్నారంటే నిజంగా క్యాడర్‌కి లీడర్ చేసే ద్రోహమని అనడంలో ఏమాత్రం




మొహమాటపడక్కర్లేదు. ఇది మేము అంటున్నది కాదు.,చమటోడ్చి ఎన్నికల్లో శ్రమించిన వారి మనోగతం. "అధికార కాంగ్రెస్‌లో ఈ పర్యవసానం నిప్పు పెట్టిందనే" పదాన్ని అందుకే వాడటం జరిగింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా వ్యవస్థల్ని మేనేజ్ చేయగల సత్తా ఉన్న ఇంతకీ ఆ లీడర్ పేరేంటో ?

### అడవి దారిలో అన్నీ ప్రశ్నలే

పూసుగుంట అటవీ ప్రాంతంలో భారీ ఎత్తున "అక్రమ ఇసుక సమీకరణ" జరిగిందనేది నిర్వివాదాంశం. శుక్రవారం కూడా ప్రభాతవార్త ప్రతినిధుల బృందం ఈ ప్రదేశాలను సందర్శించింది. కేంద్ర పర్యావరణ అటవీ శాఖ నిబంధనలను కాలరాసి సాగించిన తవ్వక ప్రదేశాలను పరిశీలించింది. గూగుల్‌మ్యాప్ సమకూర్చిన సమాచారం మేరకు "ప్లస్ 5:30 అక్షాంశం" వద్ద "పిన్‌కోడ్ నెంబర్:507306" పై ఖచ్చితమైన ప్రదేశాన్ని సూచించబడింది. సరిగ్గా ఇక్కడే పెద్దఎత్తున ఇసుక తవ్వకాలను నిర్విఘ్నంగా సాగించారు. అందుకు సమస్త భౌతిక ఆధారాలు(ఫిజికల్ ఎవిడెన్స్) అక్కడ సజీవ సాక్ష్యమిస్తున్నాయి. "కోడిపుంజుల వాగు-పెద్దచెర్వులు" వీటిల్లోనుంచి వేల టన్నుల ఇసుకని భారీ వాహనాలతో సేకరించి తరలించారు. రవాణా సమయంలో అవి దిగబడకుండా దారిలో నేలపై కర్రలు పరిచారు. ఇంత ఆర్గనైజ్డ్‌గా అక్రమాలు సాగుతుంటే క్షేత్రస్థాయి అటవీ సిబ్బంది గమనించకపోవడం విడ్డూరం. దీనికి సూత్రధారులెవరో విచారణ జరిపించాలి. ఇందులో ఎంతమంది వ్యక్తులు పాలు పంచుకున్నారో.,క్షేత్రస్థాయి సిబ్బంది సహాయ సహకారాలు ఎంతవరకూ ఉన్నాయో నేరుగా కేంద్ర ప్రభుత్వమే నిగ్గు తేల్చాలి. పూసుగుంట రహదారి పనుల పేరుతో దమ్మపేట మండలంలోని అనేక ప్రాంతాలకు కూడా ఈ ఇసుకని విక్రయించినట్లు చెబుతున్నారు. అందులో ఎంతవరకూ నిజమున్నదో ఇక ఇప్పుడు తేల్చడం కష్టం. కానీ భవిష్యత్తులో అడ్డుకోడానికి అవకాశం ఉంటుంది. ఆ "ఇసుకాసరుడు" కేవలం అడవుల్లోని ఇసుకమీదనే కోట్లు గడించారట. అందుకు డిపార్ట్‌మెంట్ అండదండలు చాలా ఏళ్ళుగా పుష్కలంగా ఉన్నాయట. "డిఎల్‌సి" అప్రూవల్ అందులోని ఆసక్తికర అంశాలు తదితరాలపై సీరియల్‌గా వార్త అందించడం జరుగుతుంది. ఇదిలా ఉండగా పూసుగుంట కాంట్రాక్ట్ దరిమిలా అధికార కాంగ్రెస్ లోని పర్యవసానాలపై "స్పెషల్ బ్రాంచ్ వారు" దృష్టిపెట్టి నివేదికని ప్రభుత్వానికి అందిస్తున్నారు.

## నేడు వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా నిలుపుదల

*కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

ఖమ్మం 132కెవీ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా కామేపల్లి, కొత్తలింగాల, ముచ్చర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.కాగా అన్ని గ్రామాల గృహ వినియోగదారులకు సింగల్ ఫేస్ సప్లై ఉంటుందని తెలిపారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజేయు లక్ష్యం..!

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కె.రాం నారాయణ విలువలతో కూడిన జర్నలిజం అందించాలని విజ్ఞప్తి

### ఒకే రోజు 100 మంది జర్నలిస్టులకు సభ్యత్వం

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టీయూడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యమని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,









జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సామినేని మురారి ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మైస పాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన సభలో రామ్ నారాయణ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం పరిధిలో ఒక్కరోజే వందమందికి పైగా యూనియన్ సభ్యత్వం తీసుకోవడం సంతోష్కరం అన్నారు . ఆరు దశాబ్దాలకు పైబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఏకైక సంఘం నాడు ఏపీయూడబ్ల్యూజే నేడు టి యు డబ్ల్యూ జే యుడబ్ల్యూజే ఐజేయు అన్నారు . గతంలోనే అనేక పోరాటాల ద్వారా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు ఇండ్ల స్థలాలు సాధించిన ఘనత యూనియన్ ఉందన్నారు. రెండు దశాబ్దాలుగా ఖమ్మం నగరంలో, జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కావడం లేదని, ఇక పోరాటమే శరణ్యం అన్నారు. పోరాడకుండా జర్నలిస్టుల ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని గుర్తు చేశారు. జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని పిలుపునిచ్చారు. యూనియన్ కు జర్నలిస్టుల సంఖ్య ముఖ్యం కాదని, నిబద్ధత , విలువలు కలిగిన జర్నలిస్టులు యూనియన్ కు అవసరం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, రాష్ట్రంలో పెద్ద ఎత్తున యూనియన్ కు సభ్యత్వం ఉందని పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఖమ్మం నగర కమిటీ బాధ్యులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో సభ్యత్వ నమోదు విజయవంతంగా పూర్తిచేయాలని రామ్ నారాయణ సూచించారు. రాష్ట్ర కమిటీ సభ్య మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఎన్టీవీ బ్యూరో భూపాల్, విజయ క్రాంతి బ్యూరో శ్రీనివాస్, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, జిల్లా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్ తదితరులు యూనియన్ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు. ... ఒకేరోజు వందమందికి పైగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు ... : టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, బ్యూరోలు , స్టాఫ్ రిపోర్టర్లు, ఫోటో వీడియో జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు, డెస్క్ ఇన్చార్జులు, ఇతర మీడియా విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యూనియన్ సభ్యత్వాన్ని అందుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామ్ నారాయణ చేతుల మీదుగా అందరికీ సభ్యత్వాలు అందజేశారు. వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ఒకే రోజు వంద మందికి పైగా జర్నలిస్టులు సభ్యత్వాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, సత్యనారాయణ, మేడి రమేష్, జనార్ధనా చారి, ఏలూరు వేణుగోపాలరావు, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ చక్రవర్తి, రాయల బసవేశ్వర రావు, పోటు శ్రీనివాస్, ఆంధ్రప్రభ ఎడిషన్ ఇంచార్జ్ పసునూరి శ్రీనివాసరావు, డెస్క్ జర్నలిస్టులు కొమ్మినేని ప్రసాదరావు, జీ .నారాయణరావు, సందీప్ కుమార్, అచ్చిరెడ్డి, రాయల నవీన్, పాపినేని చంద్రశేఖర్, రాంబాబు, జి.నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు తదితర జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ సేవల్లో విజిలెన్స్ తనిఖీలు

ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :



తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ ( టీజీఎస్టీఎస్) ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మీ సేవల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీనిలో భాగంగా వరంగల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ పరిధిలోని ఖమ్మం జిల్లాలో శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి మీసేవ కేంద్రంలో తనిఖీలు చేశారు. తహశీల్దారు రాంప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్రాంతి సమక్షంలో మీసేవ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వివిధ ధ్రువీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలే అమలవుతున్నాయా? లేక అధికంగా వసూలు చేస్తున్నారా..? మీసేవ కేంద్రాల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సకాలంలో జమ అవుతుందా..? లేదా..?, రికార్డుల నిర్వహణ తీరు ఎలా ఉంది? అనే అంశాలపై ఆరా తీశారు. ఏ మీసేవ కేంద్రంలోనైనా ప్రభుత్వం నిర్ధారించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ సర్వీసెస్ కు ఎంత ఫీజు వసూలు చేయాలో మీసేవ కేంద్రాల్లో డిస్ ప్లే చేయాలని విజిలెన్స్ అధికారులు సూచించారు. వీటిలో ఏ నిబంధనను ఉల్లంఘించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 30 రోజుల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం , ఫిబ్రవరి 28, ప్రభాత వార్త:

30 రోజుల్లో పెండింగ్ లో ఉన్న 70 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కు మారి, ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్.ఆర్.ఎస్. పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫ రెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటర్ పరీక్ష కేంద్రాలలో ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, పరీక్షలు సజావుగా నిర్వహించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ.. రెవెన్యూ , ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి బృందంగా పని చేస్తేనే ఎల్ఆర్ఎస్ లో పురోగతి సాధ్యమని అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలో 70 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని, ప్రతి రోజు ఎంత మేరకు దరఖాస్తులు పరిష్కరించవచ్చు పరిశీలించి, ప్రతి బృందానికి లక్ష్యాలు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని కలెక్టర్ గా తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని, 30 రోజుల వ్యవధిలో 70 వేల దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు.9 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను జిల్లాలో ఆమోదించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ లేని పక్షంలో అక్రమ నిర్మాణాల తొలగింపు ఉంటుందని, నిర్మాణాలకు అనుమతి ఉండదని వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూచించారు.మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు అందించాలని, పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిఎం హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్టిసి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.